ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 203
శనివారం 01 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



# లీకు మాఫియాను అంతం చేస్తాం

## విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటానంటే ఊరుకోం: ప్రధాని మోదీ
## వందేమాతరం బిల్లులకు పార్లమెంటు ఆమోదం

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 31)



దిల్లీ: విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న పరీక్షల ప్రశ్నపత్రాల లీకు మాఫియాను తుదముట్టిస్తామని ప్రధాని నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. లీకు గ్యాంగుల ఆటకట్టించడమే కొత్త చట్టం ఉద్దేశమని స్పష్టంచేశారు. గురువారం రాత్రి పొద్దుపోయాక ఆయన ఈ మేరకు ఓ ప్రత్యేక వీడియో సందేశాన్ని ఇన్‌స్టాగ్రాంలో విడుదల చేశారు. అంతకుముందు రాజ్యసభలో విపక్ష వాకౌట్ల మధ్య.. లీకుల కట్టడి బిల్లు ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభ ఇప్పటికే ఓకే చేసిన సంగతి తెలిసిందే. వందేమాతరం బిల్లుకు కూడా గందరగోళం మధ్యే లోక్‌సభ గురువారం పచ్చజెండా ఊపింది. ఈ రెండూ రాష్ట్రపతి ఆమోదం పొందగానే చట్టరూపం దాలుస్తాయి. జాతీయ గేయం వందేమాతరాన్ని అవమానించడం ఇకపై శిక్షార్హమైన నేరం అవుతుంది. జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరాన్నీ పరిగణించాల్సిందేనని బిల్లు చెబుతోంది. ఉల్లంఘించినవారికి మూడేళ్ల వరకు జైలుశిక్ష, జరిమానా పడతాయి. మళ్లీమళ్లీ అదే నేరాన్ని చేస్తే ప్రతిసారీ కనీసం ఏడాది చొప్పున శిక్ష పడుతుంది. ఇప్పటివరకు జనగణమన విషయంలోనే ఈ శిక్షలు ఉండేవి.

### రాజ్యసభలో విపక్షాల వాకౌట్..

అంతకుముందు... రాజ్యసభలో లీకుల కట్టడి బిల్లు సందర్భంగా గందరగోళం నెలకొంది. పెల్లెట్ గన్‌లు వాడటంతోపాటు జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులపై పోలీసులు క్రూరంగా వ్యవహరించిన తీరుపై సభకు వచ్చి హోంమంత్రి ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబట్టాయి. యువతను శాంతింపజేయడానికే తప్పిస్తే సమస్యను పరిష్కరించేందుకు చట్ట సవరణ ఉపయోగపడదని రాజ్యసభ విపక్షనేత మల్లికార్జున ఖర్గే విమర్శించారు. లీకేజీలకు ఆస్కారం లేకుండా పరీక్షలు ఎలా నిర్వహిస్తారనేది ప్రభుత్వం చెప్పడం లేదని.. ప్రధాని, హోంమంత్రి పార్లమెంటుకు రాకపోవడం సిగ్గుచేటని అన్నారు. అమిత్‌షా వచ్చి సమాధానం చెప్పాలన్న తమ డిమాండు నెరవేరకపోవడంతో విపక్షాలు (తరువాయి 4లో...)




# వైకాపా గూండాలపై కఠినచర్యలు తప్పవు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 31)

చట్టాన్ని అతిక్రమించి మహిళా అధికారిపై దాష్టీకానికి ఒడిగట్టిన వైకాపా గూండాలపై కఠిన చర్యలు తప్పవని మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. శ్రీకాకుళంలో విధుల్లో ఉన్న మహిళా ఎస్ఐపై వైకాపా నాయకులు ప్రవర్తించిన తీరు తీవ్ర ఆక్షేపణీయమని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో మహిళల భద్రత, గౌరవంతో చెలగాటమాడితే సహించేది లేదని స్పష్టం చేశారు. మహిళలను అవమానించడం, రాక్షస ఆనందం పొందడం వైకాపా డీఎన్ఏలోనే ఉందని మంత్రి లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత తల్లిని, చెల్లిని గెంటేసిన చరిత్ర జగన్ రెడ్డిదైతే... సమాజంలో కనిపించిన ప్రతి మహిళను అవమానించడం వైకాపా నాయకుల సంస్కృతిగా మారిందని ధ్వజమెత్తారు. విధుల్లో ఉన్న మహిళా అధికారిపై దురుసుగా ప్రవర్తించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని తేల్చి చెప్పారు.

# ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధం..

- నేడు భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- భారీ భద్రత.. 7,000 మంది పోలీసుల మోహరింపు
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖద్వారంగా ఈ విమానాశ్రయం
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 31)



"ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధమైంది... మోదీ జీ, మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం" అంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నానికి ఇప్పుడు రెక్కలొచ్చాయని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ప్రాంత అభివృద్ధికి ముఖద్వారంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ పర్యటనపై ఫేస్ బుక్ వేదికగా చంద్రబాబు ఈ విధంగా స్పందించారు.విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు (ఆగస్టు 1) లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఉత్తరాంధ్రకు మౌలిక వసతుల కల్పనలో ఇదొక కీలక ముందడుగు అని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.ప్రధాని పర్యటన సందర్భంగా విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సుమారు 7,000 మంది పోలీసు సిబ్బందిని భద్రతా విధుల్లో మోహరించారు. ప్రారంభోత్సవానికి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణ, ఇతర సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ విమానాశ్రయం రాకతో ఉత్తరాంధ్రకు పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షితమవుతాయని కూటమి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# సూపర్ ఎల్ నినో సమయంలో ప్రతి నీటి బొట్టు విలువైనదే: పవన్ కల్యాణ్

## పవన్ తో సమావేశమైన నిమ్మల రామానాయుడు
## రాష్ట్రంలోని సాగునీటి పరిస్థితులపై చర్చించిన నేతలు
## నీటి ఎద్దడిపై రైతుల్లో అవగాహన కల్పించాలన్న పవన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 31)

రాష్ట్రంలో సూపర్ ఎల్‌నినో ప్రభావం వల్ల నెలకొన్న సాగునీటి కొరతపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టు ఎంతో అమూల్య మైనదని, కాలువల్లో పూడిక తీత, గట్ల లీకేజీల నివారణ వంటి తక్షణ చర్యల ద్వారా నీటి వృథాను అరికట్టాలని పిలుపు నిచ్చారు.డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సాగునీటి పరిస్థితులపై ఇరువురూ విస్తృతంగా చర్చించారు. నీటి ఎద్దడిపై రైతుల్లో అవగాహన కల్పించడంతో పాటు, ప్రత్యామ్నాయ సాగు మార్గాలపై దృష్టి సారించాలని పవన్ సూచించారు. రైతుల ఆందోళనను తగ్గించేందుకు అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా బాధ్యత తీసుకోవాలన్నారు.పిఠాపురం, పెద్దాపురం, జగ్గం పేట నియోజకవర్గాల రైతు ప్రయోజనాల కోసం ఏలేరు ప్రాజెక్టు నుంచి వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేసినందుకు మంత్రి నిమ్మల రామానాయుడికి పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించేందుకు తానే (తరువాయి 4లో...)

# నైపుణ్యాల పెంపుతోనే స్వయం సమృద్ధి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 31)

యువత నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఆర్థికంగా బలోపేతం కావడానికి, స్వయం సమృద్ధి సాధించడానికి అవకాశం ఉంటుందని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్ పేర్కొన్నారు. విజయవాడ కొత్తపేటలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాలలో ఏపీ ట్యాక్స్ బార్ అసోసియేషన్, స్వర్ణాంధ్ర పీ–4 ఫౌండేషన్ల ఆధ్వర్యంలో జీఎస్‌టీపై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్ మాట్లాడుతూ సరైన శిక్షణ, అవగాహనతో ఆర్జించిన జ్ఞానాన్ని ఆచరణలో ఉపయోగించినప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య (తరువాయి 4లో...)




# భారత్‌పై ట్రంప్ ప్రభుత్వ ప్రత్యేక దృష్టి.. కొత్త దౌత్య వ్యూహం సిద్ధం

- ట్రంప్ కొత్త వ్యూహంలో భారత్‌కు ప్రాధాన్యం
- ఆసియాపై దృష్టి పెంచనున్న అమెరికా
- చైనా ప్రచారాన్ని ఎదుర్కోవడమే లక్ష్యం
- డిజిటల్ వేదికలకు అధిక ప్రాధాన్యం
- షార్ట్ వీడియోలు, పోడ్‌కాస్ట్‌లపై ఫోకస్
- యూఎస్ఏజీఎం అధిపతి సారా రోజర్స్ వెల్లడి




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 31)

ట్రంప్ ప్రభుత్వ కొత్త ప్రజా దౌత్య వ్యూహంలో భారత్‌కు కీలక స్థానం దక్కింది. ఆసియాపై మరింత దృష్టి సారిస్తూ విదేశాల్లో సమాచార వ్యాప్తి విధానాన్ని మార్చేందుకు అమెరికా సిద్ధమవుతోంది. ఈ క్రమంలో భారత్, జపాన్ వంటి దేశాలకు ప్రాధాన్యం పెంచనున్నట్లు అమెరికా గ్లోబల్ మీడియా ఏజెన్సీ (యూఎస్ఏజీఎం) డైరెక్టర్ పదవికి నామినేట్ అయిన సారా రోజర్స్ వెల్లడించారు.అమెరికా సెనేట్ విదేశాంగ వ్యవహారాల కమిటీ ముందు మాట్లాడిన రోజర్స్.. ఆసియా తమ ప్రాధాన్య ప్రాంతాల్లో ఒకటిగా ఉంటుందని చెప్పారు. చైనా, ఇతర నిరంకుశ దేశాల దుష్ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు కొత్త వ్యూహం అవసరమని అభిప్రాయపడ్డారు. వాయిస్ ఆఫ్ అమెరికా, రేడియో ఫ్రీ ఆసియా, రేడియో ఫ్రీ యూరప్ వంటి అంతర్జాతీయ ప్రసార సంస్థలను యూఎస్ఏజీఎం నిర్వహిస్తోంది.భారత్, జపాన్‌లో సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉన్నందున ఆ దేశాలపై తాను ఎక్కువగా దృష్టి పెట్టినట్లు (తరువాయి 4లో...)

# భోగాపురం.. ఆధునిక ఎయిర్ పోర్టుకు ప్రతిరూపం



- భోగాపురంలో సెమీకండక్టర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- కర్నూలు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుకు శ్రీకారం
- కీలక జాతీయ రహదారి ప్రాజెక్టులు జాతికి అంకితం
- సోషల్ మీడియా వేదికగా వెల్లడించిన ప్రధాని నరేంద్ర మోదీ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 31)

ఆంధ్రప్రదేశ్‌లో పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. రాష్ట్ర అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కించే ఈ ప్రాజెక్టుల వివరాలను ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. వీటిలో ప్రధాన ఆకర్షణగా విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నిలుస్తోంది. ఈ విమానాశ్రయానికి సంబంధించిన ఆకర్షణీయమైన ఫొటోలను కూడా ప్రధాని పంచుకున్నారు.భోగాపురం విమానాశ్రయం ఒక ఆధునిక, భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా నిర్మించిన ప్రాజెక్టు అని ప్రధాని అభివర్ణించారు. కనెక్టివిటీ, వాణిజ్యం, సృష్టించే కుట్రతోనే ఆయన విశాఖ పర్యటనకు వచ్చారని ఆరోపించారు. (తరువాయి 4లో...)

# ఈ ఏడాది అధికమాసం.. తిరుమలలో రెండుసార్లు శ్రీవారి బ్రహ్మోత్సవాలు

- ఈ ఏడాది శ్రీవారి భక్తులకు కన్నుల పండుగ
- అధికమాసం కారణంగా తిరుమలలో రెండుసార్లు బ్రహ్మోత్సవాలు
- సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు
- అక్టోబర్ 12 నుంచి 20 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు
- సెప్టెంబర్ 19న గరుడ సేవ, 22న రథోత్సవం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 31)

తిరుమల శ్రీవారి భక్తులకు ఈ ఏడాది కనుల పండుగ కలగనుంది. అధికమాసం కారణంగా కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి రెండుసార్లు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బ్రహ్మోత్సవాల (తరువాయి 4లో...)

# రైతులకు శుభవార్త.. పీఎం-కిసాన్ పథకం మరో ఐదేళ్లు పొడిగింపు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 31)

2030–31 ఆర్థిక సంవత్సరం వరకు పథకం కొనసాగింపు
ఐదేళ్ల కోసం రూ. 3.15 లక్షల కోట్ల కేటాయింపునకు ఆమోదం
ఏటా రూ. 6,000 ఆర్థిక సాయం యథాతథంగా కొనసాగింపు
కేంద్ర ప్రభుత్వం రైతులకు శుభవార్త అందించింది.
దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం–కిసాన్) పథకాన్ని మరో ఐదేళ్ల పాటు పొడిగించాలని నిర్ణయించింది. (తరువాయి 4లో...)




# భోగాపురం విమానాశ్రయం ఏపీకి మణిహారం

## జగన్‌పై పల్లా శ్రీనివాసరావు నిప్పులు
## రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారన్న పల్లా
## భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి 5 లక్షల మందిని రప్పిస్తామని వెల్లడి
## ఉత్తరాంధ్రకు గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్లు పోటెత్తుతాయని ధీమా

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 31)

ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఒక దివ్య మణిహారం లాంటిదని, ఈ విషయాన్ని మాజీ సీఎం జగన్ గుర్తుంచుకోవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. విమానాశ్రయం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధమైన వేళ, రాష్ట్రంలో జరుగుతున్న ఈ భారీ అభివృద్ధిని చూసి జగన్ ఓర్చుకోలేక పోతున్నారని విమర్శించారు. కేవలం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి ఆటంకాలు (తరువాయి 4లో...)







ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

01.08.26 శనివారం


## మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 31)

మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబుబు ఆగష్టు 1వ తేదీన మార్కాపురంలోని ఆయన నివాసంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరగనున్నాయి. శుక్రవారం సాయంత్రం ఆయన నివాసానికి వెళ్ళిన యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ముందస్తు జన్మదిన (తరువాయి 4లో...)

## ఇద్దరు గంజాయి విక్రేతలు అరెస్టు

### 1.390 కిలోల గంజాయి స్వాధీనం

### మీడియాతో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్‌కుమార్




(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 31)

గంజాయి అక్రమంగా అమ్ముతున్నారని వచ్చిన సమాచారం మేరకు పొదిలి పోలీసులు గురువారం అర్ధరాత్రి స్థానిక ఆర్టీసి బస్టాండ్‌లో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సీఐ రాజేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రాజేష్ కుమార్ శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. గురువారం అర్ధరాత్రి పొదిలి బస్టాండ్‌లో గంజాయి అమ్ముతున్నారని సమాచారం వచ్చిందని సీఐ సిబ్బందితో దాడి చేయగా వద్దిపోగు నరసింహం, వద్దిపోగు ప్రతాప్ అను ఇద్దరు అమ్ముతున్నారని, వారిని అదుపులోకి తీసుకొని వారి నుండి సుమారుగా 190 గ్రాముల గంజాయి (తరువాయి 4లో...)




## జిల్లాలో మొత్తం 8,22,972 లక్షల ఓటర్లు

### ముసాయిదా జాబితాను ప్రకటించిన జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 31)

సర్ కార్యక్రమంలో భాగంగా ముసాయిదా జాబితా ఓటర్లను జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా స్థానిక కలెక్టరేట్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి ఓటర్లకు సంబంధించిన సాఫ్ట్ కాపీని వారికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముసాయిదా జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 8,22,972 లక్షల మంది ఓటర్లు ఉన్నట్లు ప్రకటించారు. వీరిలో పురుషులు 4,18,727, మహిళలు 4,07208 లక్షల మంది ఉన్నారని తెలిపారు. వీటి పై ఆగస్టు 30వ తేది వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందన్నారు. కొత్త ఓటర్ల నమోదుకు ఫారం 6, మరణించిన వారిని తొలగించేందుకు ఫారం 7, పేరు, చిరునామా, వయస్సు, వేరే చోటికి మారేందుకు ఫారం 8 ద్వారా ప్రక్రియను నిర్వహిస్తారని తెలిపారు. అక్టోబర్ 3వ తేదిన తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరిని జాబితాలో చేర్చేందుకు అధికారులు, సిబ్బంది అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, ఇతర అధికారులు, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

### ఎస్ కె కరిముల్లా, డి సునీల్ డిమాండ్

### అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

### జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 31)

ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరసన జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద జర్నలిస్టులు నిరసనను చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ చిన్న కరీముల్లా, దాసరి సునీల్ మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు సమస్య అపరిష్కృతంగా ఉందని, ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున కేటాయిస్తామని గత ప్రభుత్వం జీవో జారీ దరఖాస్తులు స్వీకరించిందన్నారు. వారికి స్థలం కేటాయించడంతోపాటు ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిజం వృత్తి ప్రమాదంలో పడిందని ఉద్యోగ భద్రత పని పరిస్థితులు ఇతర సదుపాయాలు అధ్యయనంపై వీలుగా ప్రభుత్వం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు వివిధ రాష్ట్రాలలో జర్నలిస్టులకు ప్రభుత్వాలు పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నాయని రాష్ట్రంలో పెన్షన్ పథకం అమలు పరిశీలించేందుకు ఒక కమిటీ నియమించాలని కోరారు. రాష్ట్ర కేంద్రంలోని జర్నలిస్టులకు అందరికీ రాయితీపై ఏసీ బస్సుల్లో ప్రయాణం చేసేందుకు అనుమతించేలా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు వీలుగా రాష్ట్రంలో హోంశాఖ మంత్రి నేతృత్వంలో హైపర్ కమిటీ జిల్లాలో ఉన్నత పోలీసు అధికారులతో కొన్ని కమిటీలు వేసేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు జర్నలిస్టుల సంక్షేమం కోసం వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసి 50 కోట్ల కేటాయించాలని డిమాండ్ చేశారు కార్మిక శాఖ పరిధిలో అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు కల్పిస్తున్న బీమా పథకం జర్నలిస్టులకు వర్తింపజేసేందుకు వీలుగా కార్మిక శాఖ కమిషనర్ ప్రతిపాదనలు పంపారని ఈ విషయమై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర నాయకులు గొట్టిపాటి నాగేశ్వరరావు ఎస్వీ బ్రహ్మం మాట్లాడుతూ పెండింగ్ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకపోతే దశల వారి ఉద్యమాన్ని ప్రకటిస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో రవికుమార్ ని కలిసి వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు వి నాగేశ్వరరావు, (తరువాయి 4లో...)




## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### పెన్షన్ సౌకర్యం కల్పించాలి

### మీడియా యొక్క మిషన్ ఏర్పాటు చేయాలి

### ఏపీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 31)

పాలకులు మారినా... ప్రభుత్వాలు మారినా... జర్నలిస్టుల సమస్యలు మాత్రం అలాగే మిగిలిపోతున్నాయి. పరిష్కరించేందుకు పాలకులకు మనసు రావడం లేదు. హామీలు ఇవ్వడం కానీ... ఆదుకున్నది ఏమీ లేదు. ఈ మేరకు ఏపీడబ్ల్యూజేఎఫ్ (తరువాయి 4లో...)

## సెప్టంబర్ 1వ తేదీ నాటికి నీటి విడుదలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం

### జిల్లా కలెక్టర్ ఎం విజయసునీత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 31)

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి, సెప్టెంబర్ 1 నాటికి నీటిని విడుదల చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతిని నేడు పరిశీలించడం జరిగిందని, వేగంగా పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో భాగంగా ప్రత్యేక వాహనాల్లో జంట సొరంగాల్లోకి వెళ్లి ముందుగా టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ బీఎం) పనులను పరిశీలించి, పురోగతి సంబంధిత వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు టన్నెల్ 2 లో పనులు చాలా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. దాదాపు నెల రోజుల క్రితం 2,000 మీటర్లకు పైగా బ్యాలెన్స్ ఉన్నటువంటి లైనింగ్ పనిని, ప్రస్తుతం దాదాపు 460 మీటర్ల వరకు తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. మిగిలిన 460 మీటర్ల లైనింగ్ పనిని కూడా ప్రణాళికాబద్ధంగా, వీలైనంత వేగంగా, ఆగష్టు 15 లోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముంపునకు గురవుతున్న 11 గ్రామాలకు సంబంధించిన పునరావాస కాలనీల్లో ప్రాథమిక సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ పనులు అత్యంత వేగంగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సత్వరమే పనులన్నీ పూర్తి చేసి, ఇప్పటికే పరిహారం అందుకున్న నిర్వాసితులను (తరువాయి 4లో...)

## రాజా పానగల్ రోడ్ లో విష్ణుమూర్తి దారుణ హత్య




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 31)

ఒంగోలులోని రాజాపానగల్ రోడ్డు 8వ లైన్‌లో నివాసం ఉంటున్న మేడపు విష్ణుమూర్తి అనే వ్యక్తి పై అదే ప్రాంతానికి చెందిన సిద్దు అనే వ్యక్తి దారుణంగా హత్య చేశారు. ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు రాజా పానగల్ రోడ్డు నెం. 8లో నివాసముంటున్న విష్ణుమూర్తి అనే వ్యక్తి ఇంటికి తరచూ అతని ఇంటి సమీపంలో ఉన్న సిద్దు అనే వ్యక్తి వచ్చి వెళ్తున్నారని తెలిసిందన్నారు. అయితే సిద్ధూ ఎల్లవేళలా గంజాయి మత్తులో ఉంటాడని, ఇంట్లో ఆడపిల్ల ఉందని, ఇంటికి రానివ్వొద్దని విష్ణుమూర్తి తన ఇంటి సభ్యులను హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సిద్దు విష్ణుమూర్తి పై కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు తెలుస్తుందన్నారు. వెంటనే ఒంగోలు రిమ్స్‌కు తరలించగా రిమ్స్‌లో మృతి చెందినట్లు తెలిపారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తెలుస్తాయని డీఎస్పీ పేర్కొన్నారు. రిమ్స్‌లో ఉన్న మృతదేహాన్ని డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు, (తరువాయి 4లో...)

మొదటి పేజీ తరువాయి

# లీకు మాఫియాను అంతం చేస్తాం

వాకౌట్ చేశాయి. తర్వాత బిల్లును సభ ఆమోదించింది.
అయోధ్య రామాలయ విరాళాల అవకతవకలపై ఆందోళన చేస్తున్న విపక్ష ఎంపీలు

**నేను అల్లానే ఆరాధిస్తా: అసదుద్దీన్**

ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ– మత స్వేచ్ఛకు రాజ్యాంగంలో ఉన్న హామీని ఈ బిల్లు ఉల్లంఘిస్తోందన్నారు. 'వందేమాతరంలో దేవతల గురించి ఉంటుంది. అది రాజ్యాంగానికి విరుద్ధం. జనగణమన ఆలపిస్తున్నప్పుడు మనకు దానిలో దేశం కనిపిస్తుంది. కానీ వందేమాతరం ఒక ప్రార్థన. నేనొక ముస్లింను.. అల్లాను మాత్రమే ఆరాధిస్తాను' అని స్పష్టంచేశారు. దేశాన్ని హిందూరాజ్యంగా మార్చడమే బిల్లు ఉద్దేశమని ఆరోపించారు. విపక్ష నిరసనల మధ్య సభను శుక్రవారానికి వాయిదా వేశారు.

**పోలీసు చర్య.. అయోధ్యపై నిరసనలు**

దిల్లీలో నిరసనకారులపై పోలీసులు వ్యవహరించిన తీరు, అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ వంటి అంశాలపై ప్రియాంకా గాంధీ సహా విపక్ష ఎంపీలు పార్లమెంటు మకర ద్వారం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. విరాళాల చోరులు గద్దె దిగాలని, హోం మంత్రి పార్లమెంటుకు రావాలని నినదించారు. అక్కడొక విరాళాల పెట్టెను ఉంచి, దానిలో డబ్బులు వేస్తూ.. వినూత్నంగా నిరసనలు తెలిపారు.

## సూపర్ ఎల్ నినో సమయంలో ప్రతి నీటి బొట్టు విలువైనదే: పవన్ కల్యాణ్

స్వయంగా ఏలేరు ఆయకట్టు ప్రాంతాల్లో పర్యటిస్తున్నట్లు మంత్రి వివరించారు.
కాగా, ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని మంత్రి నిమ్మల అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరితగతిన పూర్తి కోలుకుని, మళ్లీ ప్రజాసేవలో మునుపటి కంటే మరింత చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు.

## నైపుణ్యాల పెంపుతోనే స్వయం సమృద్ధి

మాట్లాడుతూ ఏపీ ట్యాక్స్ బార్ అసోసియేషన్ విద్య, శిక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమన్నారు. స్వర్ణాంధ్ర పీ–4 ఫౌండేషన్ వైస్ ఛైర్‌పర్సన్ కుటుంబరావు కూడా మాట్లాడారు. జీఎస్‌టీ రిజిస్ట్రేషన్, రిటర్నుల దాఖలు, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్, పన్ను చెల్లింపులు తదితర అంశాలపై అసోసియేషన్ ప్రతినిధులు శిక్షణ ఇచ్చారు. ఏపీ ట్యాక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రామరాజు శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షుడు ఎం.వి.జె.కె.కుమార్, కార్యదర్శి జె.ఎన్.వి.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

## భారత్‌పై ట్రంప్ ప్రభుత్వ ప్రత్యేక దృష్టి.. కొత్త దౌత్య వ్యూహం సిద్ధం

రోజర్స్ తెలిపారు. ఈ దేశాలకు సంబంధించిన పోస్టులను సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ చేసినట్లు చెప్పారు. సంప్రదాయ రేడియో, టెలివిజన్‌కే పరిమితం కాకుండా ప్రజలు ఎక్కువగా ఉపయోగించే డిజిటల్ వేదికలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో షార్ట్ వీడియోలు, పాడ్‌కాస్ట్‌లు, ప్రవాస భారతీయుల గ్రూప్ చాట్‌లు కూడా సమాచార వ్యాప్తిలో కీలక పాత్ర పోషిస్తాయని రోజర్స్ పేర్కొన్నారు. స్వతంత్ర సమాచారం అందుబాటులో లేని దేశాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని చెప్పారు. చైనాతో వాణిజ్యం, సాంకేతిక రంగం, రక్షణతో పాటు సమాచార రంగంలోనూ పోటీ పెరుగుతున్న వేళ ఈ మార్పులు చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## రైతులకు శుభవార్త.. పీఎం-కిసాన్ పథకం మరో ఐదేళ్లు పొడిగింపు

జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ మేరకు ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేశారు.
ఈ పొడిగింపుతో పీఎం–కిసాన్ పథకం 2030–31 ఆర్థిక సంవత్సరం వరకు అమల్లో ఉండనుంది. ఇందుకోసం రాబోయే ఐదేళ్లకు గానూ రూ. 3,15,614 కోట్లను కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ. 6,000 ఆర్థిక సాయం అందుతున్న విషయం విదితమే. ఈ మొత్తాన్ని మూడు సమాన వాయిదాల్లో, అంటే ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రూ. 2,000 చొప్పున ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా నేరుగా ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తారు. రైతులకు కనీస ఆదాయ భరోసా కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2019 ఫిబ్రవరి 24న ఈ పథకాన్ని ప్రారంభించింది. కేబినెట్ తీసుకున్న ఈ నిర్ణయం వివరాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. తాజా నిర్ణయంతో దేశవ్యాప్తంగా ఉన్న చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక మద్దతు నిరంతరాయంగా కొనసాగనుంది. మరోవైపు, రాబోయే ఐదేళ్లలో 5,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా 'ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజన'కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ. 5,070 కోట్లను కేటాయించింది. అలాగే, ఖేల్ ఇండియా పథకానికి రూ. 29 వేల కోట్లు, సముద్ర మంథన్ ప్రాజెక్టుకు రూ. 84 వేల కోట్లు, సొరంగాల నిర్మాణం కోసం రూ. 9,779 కోట్లు కేటాయిస్తూ మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది.

## భోగాపురం విమానాశ్రయం ఏపీకి మణిహారం

రాజకీయ కుతంత్రాలతో రాష్ట్ర వికాసాన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేసిన పల్లా... ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాబోయే రోజుల్లో మరిన్ని ప్రగతిదాయక సంస్కరణలకు శ్రీకారం చుట్టబోతోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రాజెక్టును సకల జనులు వీక్షించేలా గాజువాక నుంచి 125, జిల్లావ్యాప్తంగా 5 వేల బస్సులను ఏర్పాటు చేసి దాదాపు 5 లక్షల మంది ప్రజలకు భోగాపురం ఎయిర్‌పోర్టును దర్శించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.
గతంలో బెంగళూరు, చెన్నై నగరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయాల ఏర్పాటుతో పారిశ్రామిక విప్లవం ఏ విధంగా సాధ్యమైందో, భోగాపురం రాకతో ఉత్తరాంధ్రలోనూ అదే తరహాలో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్లు పోటెత్తుతాయని పల్లా ధీమా వ్యక్తం చేశారు. విదేశీ వ్యాపారవేత్తలు, బహుళజాతి సంస్థలు పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వస్తాయని చెప్పారు. ఫలితంగా ఉత్తరాంధ్ర ప్రాంతం 'స్వర్ణాంధ్ర'గా మారి రూపురేఖలు మార్చుకుంటుందని, ఉపాధి కోసం స్థానిక యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే అవసరం ఇకపై ఉండదని పల్లా స్పష్టం చేశారు.

## భోగాపురం.. ఆధునిక ఎయిర్ పోర్టుకు ప్రతిరూపం

పర్యాటకాన్ని ఇది గణనీయంగా పెంచుతుందని తెలిపారు. సుస్థిరత, ఇంధన సామర్థ్య సూత్రాలను పాటిస్తూ ఈ విమానాశ్రయాన్ని నిర్మించారని పేర్కొన్నారు.
వీటితో పాటు మరిన్ని కొత్త ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నట్లు మోదీ వెల్లడించారు. భోగాపురంలో ఏఎస్ఐపి సెమీకండక్టర్ ప్రాజెక్టుకు, అలాగే కర్నూలు–×ం పునరుత్పాదక ఇంధన జోన్ (ఆర్ఈజెడ్) మొదటి దశ అనుసంధానానికి సంబంధించిన ట్రాన్స్‌మిషన్ వ్యవస్థకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో, రాష్ట్రంలో పూర్తయిన కొన్ని కీలకమైన రహదారి ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నట్లు ప్రధాని తన పోస్టులో వివరించారు. వీటిలో ఎన్ హెచ్–365బీజీ పరిధిలోని రేచెర్ల – గురువాయిగూడెం మధ్య నాలుగు వరుసల రహదారి, గురువాయిగూడెం – దేవరపల్లి సెక్షన్, ఎన్ హెచ్–67పై నిర్మించిన తాడిపత్రి బైపాస్ ఉన్నాయని పేర్కొన్నారు.
విమానయానం, సాంకేతికత, పునరుత్పాదక ఇంధనం, రహదారి రవాణా వంటి కీలక రంగాల్లో చేపడుతున్న ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసి, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తాయని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఈ ఏడాది అధికమాసం.. తిరుమలలో రెండుసార్లు శ్రీవారి బ్రహ్మోత్సవాలు

తేదీలను, పూర్తిస్థాయి వాహన సేవల వివరాలను అధికా రికంగా ప్రకటించింది. దీంతో తిరుమల గిరులు గోవింద నామస్మరణతో మరోసారి మార్మోగనున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్‌లో వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు, ఆ తర్వాత అక్టోబర్‌లో నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. సాధారణంగా తెలుగు పంచాంగం ప్రకారం అధికమాసం వచ్చిన సంవత్సరాల్లో శ్రీవారికి రెండు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ సంప్రదాయాన్ని అనుసరిస్తూ టీటీడీ ఈ ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తోంది. మొదటగా, సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు నవాహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. దీనికి సెప్టెంబర్ 14వ తేదీ సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు స్వామివారు వివిధ వాహనాలపై తిరుమాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

**సాలకట్ల బ్రహ్మోత్సవాల వాహన సేవల పూర్తి షెడ్యూల్:**

ఈ సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగిసిన తర్వాత, అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలను కూడా టీటీడీ నిర్వహించనుంది. ఈ వివరాలను టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారి కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది. ఈ రెండు బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్షలాదిగా భక్తులు తిరుమలకు తరలివచ్చే అవకాశం ఉండటంతో టీటీడీ అన్ని రకాల ఏర్పాట్లను పకడ్బందీగా చేస్తోంది.

## సెప్టంబర్ 1వ తేదీ నాటికి నీటి విడుదలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం





ఆయా కాలనీలకు తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, సెప్టెంబర్ 1వ తేదీ కల్లా ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని రకాల పనులను పూర్తి చేసి, నీటిని విడుదల చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఇతర జిల్లా అధికారులు, ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజా పానగల్ రోడ్ లో విష్ణుమూర్తి దారుణ హత్య



టూ టౌన్ సీఐ వీర నాయక్ సందర్శించి జరిగిన సంఘటన పై కుటుంబ సభ్యులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు. ఈ హత్య వ్యవహారంలో నిందితుడు సిద్ధు ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు.

## జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించండి






ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మీ భక్తవత్సలం, టివి 9 స్టాఫ్ రిపోర్టర్ ఫిరోజ్ బేగ్, టీవీ ఫైవ్ స్టాఫ్ రిపోర్టర్ జనార్ధన్, ఆర్‌టీవీ స్టాఫ్ రిపోర్టర్ షేక్ శ్రీనివాస్, సాక్షి టివి స్టాఫర్ మీసాల శ్రీనివాస్, 10 టీవీ స్టాఫర్ శంకర్, పి9 టీవీ మేనేజింగ్ డైరెక్టర్ పోలినేని కిరణ్ ,ఆంధ్రప్రభ బ్యూరో ఇంచార్జ్ పి విజయ భాస్కర్‌రెడ్డి, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖుషిదా, ఉపాధ్యక్షులు యు రాజశేఖర్, సాయి, కోశాధికారి వి కోటయ్య, జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ఆందోళనలు శుక్రవారం కొనసాగాయి. మార్కాపురం కలెక్టరేట్లోనూ జర్నలిస్టులు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ప్లకార్డులు చేతబట్టి నిదానదాలు చేశారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధి వెన్న శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ఆందోళనలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు ఓబులశెట్టి రాధాకృష్ణదాస్ మాట్లాడారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయన్నారు. కనీసం ఇంటి స్థలం కూడా దక్కని వారెందరో ఉన్నారన్నారు. చాలీచాలని వేతనాలతో జర్నలిస్టులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం ఉదారత చాటుకోవాలన్నారు. మన దేశంలోనే కొన్ని రాష్ట్రాలలో రూ.15 వేల వరకు 60 ఏళ్ల పైబడిన జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కొన్ని రాష్ట్రాలలో రూ.10 వేలు ఇస్తున్నారని చెప్పారు. మన రాష్ట్రంలో మాత్రం అలాంటిదేమీ లేదన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యం కోసం హెల్త్ కార్డులు కూడా సక్రమంగా రావడం లేదన్నారు. హెల్త్ కార్డులు నూతనంగా జారీచేయాలని కోరారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థల పట్టాలు ఇవ్వాలన్నారు. కార్మిక బీమా సదుపాయం కల్పించాలన్నారు. మీడియా కమిషన్ ఏర్పాటు తక్షణమే జరగాలన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ వి వెంకట నాగరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలోవెన్నా శ్రీనివాసరెడ్డి (ప్రజాశక్తి), నర్రా వెంకటేశ్వరరెడ్డి (ప్రజాశక్తి), పి బాలనరసయ్య(ప్రజాశక్తి), ఆర్ రామకోటిరెడ్డి (ఆంధ్రప్రభ), డివిఎన్ మూర్తి (ప్రజాశక్తి), శివపురం మురళీకృష్ణ (షణ్ముఖ వెలుగు), షేక్ ఖాజావలి (షణ్ముఖ వెలుగు), పిచ్చిరెడ్డి (షణ్ముఖ వెలుగు), అన్వర్ (ఏజె న్యూస్), వెన్నా వెంకటేశ్వరరెడ్డి (ఆంధ్రప్రభ), నారాయరెడ్డి (టివి5), వేంపాటి పిచ్చిరెడ్డి, వాడ అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 31)**
విశాఖ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలంలో కొలువైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిమాన్వితమైన కప్పస్తంభం చుట్టు ప్రదక్షిణలు చేశారు. ఆలయ అధికారులు, ఎమ్మెల్యేకు స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల దర్శనం చేయించారు.



## ఇద్దరు గంజాయి విక్రేతలు అరెస్టు

స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం వారిని మీకు ఎక్కడి నుండి వచ్చింది, ఎవరు సరఫరా చేస్తున్నారనే విషయాలను తమదైన శైలిలో విచారించారు. సాయి అనే వ్యక్తి నుండి తీసుకున్నట్లు వారు తెలియజేశారన్నారు. శుక్రవారం ఉదయం సాయిని అదుపులోకి తీసుకొని విచారించగా అతని వద్ద 1 కేజీ 200ల గ్రాముల గంజాయి దొరికినట్లు ఆయన చెప్పారు. ముగ్గురి వద్దనుండి 1 కేజి 390 గ్రాముల గంజాయిని స్వాధీనం చేకున్నట్లు తెలిపారు. వారి పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఆయన చెప్పారు. గంజాయి అమ్మడం, కొనుగోలు చేయడం నేరం కనుక ఎవరైనా అక్రమంగా అమ్మినట్లు తెలిసిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ముఖ్యంగా గంజాయి తాగుతున్నట్లు, తాగినట్లు తెలుసుకునేందుకు పరీక్షా కిట్లు వచ్చాయని తాగిన వ్యక్తిని వెంటనే పరీక్షించవచ్చున్నారు. కనుక యువత మద్యం, గంజాయికి బానిస కాకుండా మంచి చదువులు చదువుకోవాలని ఆయన కోరారు. మీడియా సమావేశంలో పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్ ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు

శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా రాంబాబు అన్న సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సంతోషాలతో, ప్రజల ఆశీస్సులతో నిండి, ప్రజా సేవలో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని అన్నా రాంబాబుకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## పేద విద్యార్థులకు వరం బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ




**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూలై 31)**

పేద విద్యార్థుల పాలిట వరంలాంటి సంస్థ బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారి సంస. ఈ సంస్థ మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని, విద్యార్థులకు సుమారు 20 మందికి ప్రతి నెల సందర్భానుసారంగా వారికి కావలసిన మౌలిక వస్తువులను పాఠశాల ప్రధానోపాధ్యాయుల, సంస్థ డైరెక్టర్ల ఆధ్వర్యంలో పంపిణీయడం జరుగుతుంది. కానీ ఈ సంస్థ ఈ పాఠశాలలో 2010 నుండి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో చేదోడు, వాదోడుగా ఉంటూ వారికి వివిధ రూపాలలో వస్తు రూపేనా, నగదు రూపేన సహాయ, సహకారాలందిస్తుంది. అంతే కాక ఈ సంస్థ సభ్యులు విద్యార్థులకు విద్య పట్ల పట్టుదల, క్రమశిక్షణ పోటితత్వం పెంపొందించేందుకు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థాయిలో అత్యధిక మార్కులు పొందిన వారికి ప్రోత్సాహక బహుమతులను కూడా ప్రకటించింది. అందులో భాగంగా ప్రతి నెల పేద విద్యార్థులకు అందించే సహాయమే కాక అదనంగా సమ్మెట్ 2లో భాగంగా 2025–2026 సంవత్సరం మార్చిలో జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఇద్దరి టాపర్లుగా అనగా మొదటి స్థానం సాధించినాకే, దివ్యకు రూ.1000లు, ద్వితీయ స్థానం పొందిన వెంకట మహేష్‌కు రూ.500లు, 9వ తరగతిలో ప్రథమ స్థానం పొందిన కేజివిఆర్, ప్రణీతకు రూ.300లు, బి పూజితకు రూ.200లు, 8వ తరగతిలో ప్రథమ స్థానం పొందిన ఎస్ చైతన్యకు రూ.300లు, ద్వితీయ స్థానం పొందిన విభావనకు రూ.200లు, 7వ తరగతిలో ప్రథమ స్థానం పొందిన ఆర్ దీపాన్వితకు రూ.300లు, ద్వితీయ స్థానం పొందిన కె శివప్రసన్నకు రూ.200లు, 6వ తరగతిలో ప్రథమ స్థానం పొందిన కెటీవీ నాగరత్నం కు రూ.300లు, ద్వితీయ స్థానం పొందిన కె గాయత్రీ మాధవి కి రూ.200లు చొప్పున విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులను పది మంది విద్యార్థులకు మొత్తం రూ.3500లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజ్ సుధాకర్, సంస్థ డైరెక్టర్ గోసు శ్రీనివాసులు, ఉపాధ్యయుల చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు అందజేశారు. అనంతరం హెచ్ఎం ఎం సుధాకర్, సంస్థ డైరెక్టర్ జి శ్రీనివాసులు సంయుక్తంగా మాట్లాడుతూ బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ పేద విద్యార్థిని, విద్యార్థుల పట్ల చూపుతున్న ఆదరాభిమానాలు, సహాయ, సహకారాలు మరువలేనివన్నారు. విద్యార్థులు సంస్థ అందిస్తున్న ఈ ఉపకారాలను సద్వినియోగం చేసుకొని వారి ఆకాంక్షలకు అనుగుణంగా భవిష్యత్తులో విద్యలో రాణించి అత్యున్నత స్థాయికి ఎదగాలని వారు కోరారు. అంతే కాక మీరు కూడా భవిష్యత్తులో ఎంతోమంది పేద విద్యార్థినీ, విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులుపాల్గొన్నారు.

## ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వ్యవస్థాపక రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ బి హరిబాబుకి అంతర్జాతీయ గౌరవం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 31)**

ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వ్యవస్థాపక రిజిస్ట్రార్, ప్రముఖ రసాయన శాస్త్రవేత్త ప్రొఫెసర్ డా. బి. హరిబాబు ప్రపంచ ప్రఖ్యాత రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ , యునైటెడ్ కింగ్‌డమ్వారు ప్రదానం చేసే అత్యంత ప్రతిష్ఠాత్మక ఫెలో ఆఫ్ ది రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ గౌరవానికి ఎన్నికయ్యారు. రసాయన శాస్త్రం రంగంలో ఆయన నిర్వహించిన విశిష్ట పరిశోధనలు, అత్యుత్తమ బోధన, శాస్త్రీయ నాయకత్వం, అలాగే ఉన్నత విద్య అభివృద్ధికి అందించిన విశేష సేవలను గుర్తించి సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఆర్ఎస్‌సీ మెంబర్‌షిప్ అధికారికంగా ప్రొఫెసర్ డా. బి. హరిబాబుని అభినందిస్తూ, ఇకపై ఆయన తన పేరుకు "ఎఫ్ఆర్ఎస్‌సీ " అనే గౌరవ హోదాను ఉపయోగించవచ్చని ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత శాస్త్రవేత్తలకు మాత్రమే లభించే ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, అలాగే భారతీయ శాస్త్ర సమాజానికి గర్వకారణమని విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు ప్రశంసించారు. ఈ విశిష్ట విజయం పై శ్రీ హర్షిణి విద్యాసంస్థల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్, కార్యదర్శి, కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డైరెక్టర్ గోరంట్ల హర్షిత్, డీన్ డాక్టర్ దాది ఆంజనేయులు, జి ఎం ఆర్ల శివరాం, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం నాగేంద్ర, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ప్రొఫెసర్ డాక్టర్ బి హరిబాబు కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి సన్మానం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 31)**

సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ డీపీఓ, పోలీసు సిబ్బంది ని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీస్‌లోని అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వి వెంకట రామమోహన్, వైపాలెం పియస్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ షేక్ ఖాసీం వలి, జిల్లా ఎఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఇ నారాయణరెడ్డిలను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, వెండి జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టు జిల్లా పోలీసు పరిపాలనలో అత్యంత కీలకమైనదని, జిల్లా పోలీసు కార్యాలయంలో రోజువారీ పరిపాలనా వ్యవహారాలు, వివిధ సెక్షన్ల పనితీరు, ఫైళ్ల నిర్వహణ, పరిపాలనా సమన్వయం వారి పర్యవేక్షణలోనే కొనసాగుతాయన్నారు.పోలీసు సిబ్బంది సర్వీస్ రికార్డులు, జీతభత్యాలు, బదిలీలు, సెలవులు, పదోన్నతులు, ఉద్యోగ విరమణకు సంబంధించిన అన్ని అంశాలను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించారన్నారు. పోలీసు శాఖలో చేరిన నాటి నుంచి ప్రజలకు సేవ చేస్తూ గౌరవప్రదంగా ఉద్యోగ విరమణ పొందడం గొప్ప అదృష్టమన్నారు. పోలీసు విధుల నిర్వహణలో కుటుంబానికి దూరంగా ఉండి జిల్లా పోలీసు శాఖకు అందించిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని తెలిపారు. సకాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేలా చర్యలు తీసుకుంటామని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ మిగిలిన జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్తులో వారికి ఏ సహాయం కావాలన్నా పోలీస్‌శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలీసు విధుల నిర్వహణలో నిరంతరం అండగా నిలిచిన కుటుంబ సభ్యులకు జిల్లా పోలీసు శాఖ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యుల యోగక్షేమాలు, పిల్లల విద్య, ఉద్యోగ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఆర్ఐ సీతారామిరెడ్డి, ఆర్ఎస్ఐ తిరుపతి స్వామి, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.






# తాతా సత్యనారాయణకు అభినందనలు









(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 31) వైసీపీ రాష్ట్ర వాణిజ్యవిభాగం జనరల్ సెక్రటరీగా నియమితులైన తాతా సత్యనారాయణకు స్థానిక వైసీపీ నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పొదిలి పట్టణ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, నాయకులు గొలమారి చెన్నారెడ్డి, రావూరి సుబ్బారావు, యక్కలి శేషగిరిరావు, రవ్వా శ్రీను, మంచికంటి సుధీర్, నారాయణ, ముల్లా జాకీర్, యాదాల రాముడు, సింగంశెట్టి శేఖర్, వెంకటేశ్వర్లు, మాగులూరి సుబ్బరాయుడు, మాగులూరి వెంకట రామ సుధాకర్‌రావు, కనమర్లపూడి శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల రెడ్ క్రాస్ భవనంలో ఉచిత హోమియో వైద్య శిబిరం



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 31)**

బాపట్లలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనంనందు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో శుక్రవారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరు, జిల్లేలమూడి ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్, డాక్టర్ ఐనాపురపు భువనేశ్వరి శిబిరానికి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అనంతరం ఉచిత ప్రభుత్వ హోమియో మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సాధారణ ఓ.పి సేవలతో పాటు రెడ్ క్రాస్ సొసైటీ భవనం నందు ప్రత్యేక హోమియో ఓపి సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని, దీనిలో భాగంగా వచ్చే శుక్రవారం ఈ ఉచిత హోమియో వైద్య శిబిరం నందు నెలసరి సమస్యలు, అధిక రక్తస్రావం, తెల్లబట్ట, గర్భాశయంలో గడ్డలు (ఫైబ్రాయిడ్స్), రొమ్ములో గడ్డలు, అండాశయంలో నీటి బుడగలు, అబార్షన్స్, అన్ని రకాల గర్భిణీ సమస్యలు, సంతానలేమి వంటి గైనకాలజీ వైద్యసేవల విభాగంలో డాక్టర్ ఐనాపురపు భువనేశ్వరి మరియు ఎదుగుదల లోపాలు, బుద్ధిమాంద్యం, అతిగా ప్రవర్తించడం, ఆటిజం, మట్టి, బలపం, బియ్యం తినడం, మాటలు, నడక, పళ్ళు ఆలస్యంగా రావటం, నిద్రలో పక్క తడపటం, మతిమరుపు, పాలు పడక పోవటం, అజీర్తి, వాంతులు, విరోచనాలు, మలబద్ధకం, మొలలు, ఆస్తమా, నిమ్ము, జలుబు, జ్వరం, ఎలర్జీలు, ఎడినాయిడ్స్, టాన్సిల్స్ వంటి వివిధ రకాల చిన్నపిల్లల వైద్య సేవల విభాగంలో జిల్లా ఆయుష్ ఆటిజం సెల్ నోడల్ అధికారి డాక్టర్ దాసరి చంద్రశేఖర్, వీటితో పాటు ఎక్కడా తగ్గని మొండి వ్యాధులకు అత్యుత్తమైన ప్రభుత్వ హోమియో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, కావున బాపట్ల పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత హోమియో వైద్య శిబిర సేవలను వినియోగించుకొని, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ నారాయణ బట్టు, రెడ్ క్రాస్ బృందం సభ్యులు నవనీతం, లావణ్య, రాజేష్, సిఫోరా, జాషువా, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

## దారి వివాదాన్ని సామరస్యంగా పరిష్కరిస్తాం

### సీఐ మల్లికార్జున

### సంజీవయ్య కాలనీలో దారి వివాదానికి తెరదించే దిశగా స్పాట్ విచారణ



**(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 31)**

మార్కాపురం ఆర్డీఓ, కంభం తహసీల్దార్ కిరణ్, కంభం సీఐ మల్లికార్జున సంజీవయ్య కాలనీలో దారి హక్కు (రైట్ ఆఫ్ వే) వివాదం పై శుక్రవారం సంయుక్తంగా స్పాట్ విచారణ నిర్వహించారు. వివాదానికి సంబంధించిన ఇరు వర్గాల వాదనలు, సంబంధిత భూ రికార్డులు, స్థల పరిస్థితులను అధికారులు పరిశీలించారు. సమస్యకు చట్టబద్ధంగా, శాశ్వత పరిష్కారం చూపే దిశగా విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఇరు వర్గాలు శాంతియుత వాతావరణాన్ని కొనసాగిస్తూ అధికారులకు సహకరించాలని సూచించారు.

# మామిడి రైతులకు కొమ్మ కత్తిరింపులు, ఎల్‌నినో ప్రభావం పై అవగాహన

**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జులై 31)**

చినగంజాం మండలం కడవకుదురు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మామిడి రైతులకు కొమ్మ కత్తిరింపుల నిర్వహణతో పాటు ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడే వర్షాభావ పరిస్థితుల్లో ఉద్యాన పంటల్లో తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఆర్ఎస్ బాపట్ల హెడ్ సైంటిస్ట్ డా. కె. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, మామిడి పంటలో కోత పూర్తయిన అనంతరం సుమారు 10 రోజుల పాటు చెట్లకు విశ్రాంతి ఇచ్చి, అనంతరం కొమ్మ కత్తిరింపులు చేపట్టాలని సూచించారు. చెట్లలోని అన్ని శాఖలకు గాలి, వెలుతురు, సూర్యరశ్మి సమృద్ధిగా అందేలా శాస్త్రీయ పద్ధతిలో కొమ్మలను కత్తిరించాలన్నారు. కత్తిరించిన ప్రదేశాల్లో మరియు చెట్టు కాండంపై మూడు అడుగుల ఎత్తు వరకు సున్నం, మైలుతుత్తం నీటిలో కలిపి తయారు చేసిన బోర్డో మిశ్రమాన్ని పూయాలని తెలిపారు. అనంతరం పొలాన్ని దున్ని, అవసరమైన మోతాదులో ఎరువులను పళ్లెం పద్ధతిలో వేయాలని సూచించారు. అలాగే అక్టోబర్, నవంబర్ నెలల్లో మామిడి తోటల్లో తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలను రైతులకు వివరించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి కలీం మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితుల్లో ఉద్యాన పంటలను సంరక్షించేందుకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే విత్తనాల ప్రాముఖ్యతను రైతులకు తెలియజేశారు. చీరాల ఉద్యాన శాఖ అధికారి పి అలేఖ్య మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల వివరాలను రైతులకు వివరించి, అర్హులైన రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారి (ఏవో) శ్రీ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రతి రైతు తప్పనిసరిగా పంటల బీమాలో నమోదు చేసుకుని ప్రీమియం చెల్లించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా పంట నష్టపోయే అవకాశాలు ఉన్నందున పంటలకు బీమా రక్షణ కల్పించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడవకుదురు, చినగంజం ప్రాంతాలకు చెందిన మామిడి రైతులు, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, సిరి ఎఫ్‌పీఓ సభ్యులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# స్కీమ్ వర్కర్ల కన్నెర్ర...
# కలెక్టరేట్ వద్ద ధర్నా చేసిన శ్రామిక స్త్రీశక్తి

**ఎన్నికల హామీలు అమలు చేయని ప్రభుత్వం పై భగ్గుమన్న**
**అంగన్వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు, వీఓఏలు**
**రూ.26 వేల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతే ప్రధాన డిమాండ్**
**మానవహారంతో ఐక్యత ప్రదర్శన**
**సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక**
**డిఆర్ఓ కి వినతి పత్రం అందజేత**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)**
ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు వెన్నెముకగా నిలుస్తున్న స్కీమ్ వర్కర్లు తమ హక్కుల కోసం మరోసారి పోరుబాట పట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందంటూ అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, ఆశ వర్కర్లు, వెలుగు వీఓఏలు, ఆర్‌పీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్‌కు తరలివచ్చి భారీ ధర్నా నిర్వహించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణాన్ని హోరెత్తించారు. ధర్నాకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ అధ్యక్షత వహించి 'సంక్షేమం మాతోనే... భద్రత మాత్రం మాకెందుకు లేదు?', 'హామీలు అమలు చేయాలి.. స్కీమ్ వర్కర్లకు న్యాయం చేయాలి', 'కనీస వేతనం మా హక్కు' అంటూ మారుమోగిన నినాదాలతో నిరసన ప్రాంగణం దద్దరిల్లింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు ధర్నాను ప్రారంభిస్తూ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చేది స్కీమ్ వర్కర్స్ అని , కానీ వారి జీవితాలపై మాత్రం ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, బీమా వంటి కనీస హక్కులు కూడా దక్కకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.అంగన్వాడీ కార్యకర్తలు రూ.26 వేల కనీస వేతనం, ప్రభుత్వ ఉద్యోగుల హోదా, పెన్షన్, గ్రాట్యుటీ, బకాయిల చెల్లించాలని డిమాండ్ చేశారు.వెలుగు వీఓఏలు పని మాత్రం ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువ చేయిస్తున్నారని, కానీ వేతనం మాత్రం అరకొరగా ఉందని విమర్శించారు. హెచ్ఆర్ పాలసీ, ప్రమోషన్లు, ఉద్యోగ భద్రత, రూ.10 లక్షల బీమా, రూ.26 వేల కనీస వేతనం, బకాయిల చెల్లింపు, రాజకీయ వేధింపుల నిలుపుదల వంటి డిమాండ్లను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వానికి ఈ ఉద్యమం గట్టి హెచ్చరిక అని అన్నారు. ప్రతి ఐదేళ్లకు ప్రజాప్రతినిధులు తమ వేతనాలు, పెన్షన్లు పెంచుకోవడంలో ముందుంటూ, ప్రజలకు సేవలందించే స్కీమ్ వర్కర్ల కనీస హక్కులను మాత్రం విస్మరించడం దారుణమని విమర్శించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ మజుందార్ మాట్లాడుతూ యాప్‌ల పేరుతో స్కీమ్ వర్కర్లపై అదనపు పనిభారం మోపుతూ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల మాదిరిగా పని చేయించాలని చూస్తున్న ప్రభుత్వం, అదే స్థాయిలో వేతనాలు ఇవ్వడానికి ఎందుకు వెనుకాడుతోందని ప్రశ్నించారు. రూ.26 వేల కనీస వేతనం అమలు చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.విఓఎ జిల్లా గౌరవాధ్యక్షుడు గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం మారినప్పుడల్లా రాజకీర కారణాలతో విఓఎలను తొలగించడం దుర్మార్గమన్నారు. విఓఎలకు ఉద్యోగ భధ్రత కల్పించాలన్నారు.దేశంలోనే అత్యల్ప వేతనాలతో వంటవారితో వెట్టి చాకిరీ చేయించుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఉద్యమాన్ని విరమింపజేయాలంటూ వచ్చిన ఒత్తిళ్లను లెక్కచేయకుండా పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలను అభినందించారు. ధర్నా అనంతరం ప్రకాశం భవనం నుంచి చర్చి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన స్కీమ్ వర్కర్లు అక్కడ మానవహారం ఏర్పాటు చేసి ఐక్యతను చాటుకున్నారు. మానవహారాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి.వి.కొండారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లు రోడ్డెక్కే పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఈ పోరాటం మరింత ఉధృతమవుతుందని, ఇది ఉద్యమానికి ఆరంభం మాత్రమేనని హెచ్చరించారు. ధర్నా సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి పి.వి.రమణ కలెక్టర్ సందేశాన్ని తెలియజేస్తూ, స్కీమ్ వర్కర్ల సమస్యలపై యూనియన్ నాయకులతో సంయుక్త కమిటీ ఏర్పాటు చేసి పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని హామీ ఇచ్చారు. అయితే హామీలతో కాలయాపన కాకుండా స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు యం పరిశుద్ధమ్మ,అంగన్వాడీ యనియన్ జిల్లా అధ్యక్షురాలు సి హెచ్.ఇందిరావతి, మధ్యాహ్న భోజనపథకం జిల్లా నాయకులు పి. వి. ఆర్ శ్రీనివాసులు,ఎపి గ్రామీణ ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ జిల్లా నాయకులు జాన్ బాబు మాట్లాడారు. పెన్షనర్ల సంఘం జిల్లా నాయకులు జి శేషయ్య ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు టి. రంగారావు, పి. ఆంజనేయులు, బి. సుబ్బారావు, జి. రమేష్,టి. వెంకటేశ్వర్లు, యు. ఆదిలక్ష్మి,జి.వెంకటేశ్వర్లు,టి. మహేష్, టి. రాము, జీవీబీ కుమార్,ఎస్ స్వామి రెడ్డి జి బసవపున్నయ్య , అరుణ, రాజ్యలక్ష్మి, గంగాధరి,కె. హెమీమా, యన్. ధనలక్ష్మి, శేషమ్మ, జాన్‌బాబు, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ స్కీమ్ వర్కర్లు, ప్రజా సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.







# ప్రొద్దుటూరు వాసవీ మాతకు 'ఆషాఢ మాసపు సారె' సమర్పించిన నరసరావుపేట ఆర్యవైశ్య మహిళలు

**భక్తిశ్రద్ధలతో అమ్మవారిశాలను దర్శించుకున్న**
**నరసరావుపేట మహిళామండలి మహిళలు**
**ఘనంగా స్వాగతించి ప్రసాదాలు, అమ్మవారి జ్ఞాపిక అందజేసిన**
**కార్యదర్శి మురికి నాగేశ్వరరావు**
**ఆర్యవైశ్య సభ కార్యదర్శికి నరసరావుపేట మహిళల ఘన సత్కారం**

**(షణ్ముఖ వెలుగు, ప్రొద్దుటూరు, జులై 31)**
పావన పుణ్యక్షేత్రమైన ప్రొద్దుటూరు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో ఆషాఢ మాస మహోత్సవాలు కన్నుల పండువగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా గుంటూరు జిల్లా నరసరావుపేటకు చెందిన ఆర్యవైశ్య మహిళలు ప్రొద్దుటూరు క్షేత్రానికి తరలివచ్చి అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి లిలిఆషాఢ మాసపు సారెను సమర్పించారు. పవిత్ర ఆషాఢ మాసంలో ఆనవాయితీగా వచ్చే ఆచారాన్ని పురస్కరించుకుని నరసరావుపేట మహిళామండలి సభ్యులు పసుపు, కుంకుమ గాజులు, పట్టు వస్త్రాలు, ఫలాలు మరియు మంగళద్రవ్యాలతో కూడిన విశేష సారెను అమ్మవారి చరణారవిందాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం సందర్శనకు విచ్చేసిన నరసరావుపేట ఆర్యవైశ్య మహిళలకు ప్రొద్దుటూరు అమ్మవారి శాల ఆర్యవైశ్య సభ కార్యదర్శి మురికి నాగేశ్వరరావు మరియు ప్రముఖ సభ్యులు మల్లెమల సత్యనారాయణ సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అమ్మవారి శీఘ్ర దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం అమ్మవారి శాల తరఫున నరసరావుపేట భక్తులకు శేషవస్త్రాలు తీర్థప్రసాదాలు అందజేసి అమ్మవారి దివ్య జ్ఞాపికను బహుకరించి ఆశీర్వచనాలు అందించారు. తనను కలిసిన భక్తులకు ఎంతో ఆప్యాయతతో ఆతిథ్యమిచ్చి, దర్శన ఏర్పాట్లను అద్భుతంగా పర్యవేక్షించిన ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభ కార్యదర్శి మురికి నాగేశ్వరరావును నరసరావుపేట ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అమ్మవారిశాల నిర్వహణలోనూ, భక్తుల సేవలోనూ ఆయన చూపిస్తున్న చొరవను ఈ సందర్భంగా కొనియాడారు. ఆషాఢ మాసంలో వాసవీ మాతకు సారె సమర్పించి దర్శించుకోవడం తమ పూర్వజన్మ సుకృతమని, ఈ పర్యటన ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని ఇచ్చిందని నరసరావుపేట మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట మహిళామండలి ప్రతినిధులు, సభ్యులు మరియు ప్రొద్దుటూరు క్షేత్ర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# వ్యర్థాల ప్రాసెసింగ్ ను వేగవంతం చేయాలి
## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 31)**
వ్యర్థాల ప్రాసెసింగ్ ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. శుక్రవారం ఆయన ఒంగోలు నగర శివారులోని గుత్తికొండవారిపాలెం గ్రామంలో ఉన్న వ్యర్థాల డంపింగ్ యార్డును పరిశీలించారు. నగరంలో ప్రతిరోజూ సేకరించిన వ్యర్థాలను ఇక్కడ ప్రాసెసింగ్ చేస్తున్న తీరును ప్రత్యక్షంగా వీక్షించారు. కొన్ని ఏళ్ల నుంచి వ్యర్థాలను ఇక్కడ డంపింగ్ చేస్తున్నామని, 2.56 లక్షల టన్నులు పేరుకుపోయాయని అధికారులు ఆయనకు తెలిపారు. వీటిలో ఇప్పటివరకు 1.76 లక్షల టన్నుల వ్యర్థాలను ప్రాసెసింగ్ చేశామని వివరించారు. ఈ ప్రక్రియలో వచ్చే ఆర్‌డీఎఫ్ ను సిమెంట్ ఫ్యాక్టరీలకు తరలిస్తున్నామని, ఇనర్ట్ మెటీరియల్ ను లోతట్టు ప్రాంతాలను పూడ్చేందుకు ఉపయోగిస్తున్నామని, బయో సాయిల్ పదార్థాలను ఎరువులుగా వినియోగిస్తున్నామని వారు తెలిపారు. కొత్తగా ఇక్కడ నిర్మించే డ్రై వేస్ట్ సెంటర్ పురోగతి గురించి కూడా వివరించారు. కాగా, వ్యర్థాల ప్రాసెసింగ్ త్వరగా పూర్తయ్యేలా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం ప్రజలు ఇంటి వద్దే తడిచెత్తను, పొడిచెత్తను వేరు చేసేలా అవగాహన కల్పించాలని చెప్పారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను కూడా ప్రజలకు వివరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఒంగోలు మునిసిపల్ కమిషనర్ వెంకటకృష్ణయ్య, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, మున్సిపల్ ఇంజనీర్ యేసయ్య, డీఈఈ పద్మజ, మెడికల్ ఆఫీసర్ వైష్ణవి, ఇతర అధికారులు ఉన్నారు.

# అలుపెరుగని నిబద్ధతకు ఆత్మీయ సత్కారం




**(షణ్ముఖ వెలుగు, కంభం జూలై 31)**
సామాజిక స్పృహ కలిగి వృత్తిని దైవంగా భావించే మానవతా వాదులను లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ గుర్తిస్తుంది అని కంభం లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ గోళ్ళ సుబ్బరత్నం (బాబు) అన్నారు. ఇటీవల జరిగిన కంభం లయన్స్ క్లబ్ 43వ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ రావిపూడి లక్ష్మీ నారాయణ, మాజీ గవర్నర్ విజయ్ కుమార్‌రెడ్డిల చేతుల మీదుగా కంభం పట్టణానికి చెందిన పోస్ట్‌మాన్ సత్యంను శాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించి అభినందించారు. దాదాపు 45 సంవత్సరాల పాటు సుదీర్ఘ కాలం పోస్టల్ శాఖలో విధులు నిర్వహించిన ఈదర సత్యనారాయణ (సత్యం) అంటే తెలియని వారు బహుశా పట్టణంలో ఎవరూ లేరు. దశాబ్దాలుగా కంభం వాసులకు ఉత్తరాలను చిరునవ్వుతో, సవినయంగా, చిన్న, పెద్ద తేడా లేకుండా అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ, ఎంతటి పని ఒత్తిడిలో కూడా మర్యాదతో వ్యవహరిస్తూ గ్రామ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. అటువంటి అలుపెరుగని నిబద్ధత గల నిజాయితీపరుడు ఇటీవల పదవీ విరమణ చెందిన విషయాన్ని గుర్తించిన లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల చైర్మన్ జాకీర్ హుస్సేన్ ఆయనను లయన్స్ కార్యక్రమానికి ఆహ్వానించగా గోళ్ళ సుబ్బరత్నం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం గావించి ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడడం జరిగింది. సామాన్య చిరు ఉద్యోగి ఐన తనను లయన్స్ క్లబ్ వారు గుర్తించి ఆదరించడం తనకు ఎంతో సంతృప్తిని, ఆనందాన్ని కలుగజేసిందని పోస్ట్ మాన్ సత్యం స్పందించారు.

## నేడు ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం
## ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు
### డాక్టర్ కాపా అనిల్ కుమార్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 31)

ప్రతి ఒక్కరు ఊపిరితిత్తుల క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పల్మనాలజిస్ట్ కన్సల్టెంట్ డాక్టర్ అనిల్ కుమార్ కాపా పేర్కొన్నారు. ఆగస్టు ఒకటి ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి శ్వాస అమూల్యమని, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన పెంపొందించడం, ముందస్తు గుర్తింపును ప్రోత్సహించటం, నివారణ చర్యలపై చైతన్యం కలిగించటం వైద్యులు తమ బాధ్యతగా తీసుకున్నారన్నారు.

**ఊపిరితిత్తుల క్యాన్సర్ కారణాలు...**

ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రధానంగా ధూమపానం, పరోక్ష దోమపానం, వాయు కాలుష్యం, గ్రానైట్ కాలుష్య వ్యర్థాలు, ఫ్యాక్టరీస్ నుండి వెలువడే వ్యర్థాలు, వస్తున్న తయారీ పరిశ్రమల నుండి వెలువడే ధూళి, అస్బెస్టాస్, రాడార్ వంటి హానికర రసాయనాల ప్రభావం, కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు వలన వచ్చే అవకాశం ఉందన్నారు.

**గమనించాల్సిన లక్షణాలు...**

మూడు వారాలకు పైగా కొనసాగే దగ్గు, దగ్గుతో రక్తం రావడం, ఛాతి నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గొంతు బొంగురుగా మారటం, ఆకలి తగ్గటం, బరువు తగ్గటం, తరచూ ఛాతి ఇన్ఫెక్షన్ రావటం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి.

**నివారణే ఉత్తమ రక్షణ...**

ధూమపానానికి పూర్తిగా దూరంగా ఉండటం, పరోక్ష దోమపానాన్ని కూడా నివారించటం, కాలుష్య వాతావరణం లో మాస్క్ ధరించటం, పోషకాహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ప్రమాదం ఎక్కువగా ఉన్నవారు వైద్యుల సలహా మేరకు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఈ వ్యాధి నుండి బయటపడే అవకాశం ఎక్కువగా ఉంది. ప్రారంభ దశలో వ్యాధిని గుర్తించడం ద్వారా, చికిత్స విజయవంతం అయ్యే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. దగ్గు లేదా శ్వాస సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని డాక్టర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు.

## మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 31)

ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో డిఎస్సీ నియమకాలలో జరిగిన అక్రమాలు, ఫీజు రియింబర్స్‌మెంటు విధానం, నిరుద్యోగభృతి ఇవ్వని వైనాల పై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని ఒంగోలులోని జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లోని ఏవోకి వినతి పత్రం



అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఇన్చార్జ్ కుందూరు నాగార్జునరెడ్డి, ఒంగోలు అసెంబ్లీ ఇంచార్జ్ చుండూరి రవిబాబు, అద్దంకి అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్, కాకుమాను రాజశేఖర్ నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి అదెన్న, బొట్ల రామారావు, కెవి రమణారెడ్డి, మాదాసి వెంకయ్య , కర్నాటి ప్రసాద్, కటారి శంకర్, పోశం మధుసూదన్‌రెడ్డి, క్రాంతికుమార్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గొంగటి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు పల్నాటి రవీంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూలై 31)

మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఓబులశెట్టి వారివీధి లో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి చర్యలు చేపట్టిందన్నారు. సూపర్ 6ని సూపర్ హిట్ చేసిందని ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, బూత్ కన్వీనర్ అంకిత మోహన్‌రావు, సురేష్, కంచర్ల శ్రీను, తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే ముఖ్య ఉద్దేశం
## జిల్లా కలెక్టర్ పి రాజబాబు

(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జూలై 31)

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ పి రాజబాబు పేర్కొన్నారు. శుక్రవారం ముండ్లమూరు మండల పరిషత్ కార్యాలయంలో దర్శి నియోజకవర్గస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీతో కలిసి జిల్లా కలెక్టర్ పీ.రాజా బాబు నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమ అనంతరం జిల్లా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో సుమారుగా 176 పైచిలుకు అర్జీలు అందాయన్నారు. అందులో రెవెన్యూ 127 కాగా దిరాజ్ 8, డిఆర్డిఏ 6, ఆర్డబ్ల్యూఎస్ 6 ఇతర శాఖలకు సంబంధించినవి ఉన్నాయన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు నియోజకవర్గంలో 4 ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని అందులో భాగంగా ఈ రోజు దర్శి నియోజకవర్గంలోని ముండ్లమూరు మండలంలోని మండల పరిషత్ అధికారి కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. నియోజకవర్గ స్థాయిలో సమస్యలను పరిష్కరించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. అందిన అర్జీలను మండల రెవెన్యూ అధికారులు మండల పరిషత్ అధికారులు ఆయా శాఖల జిల్లా అధికారులకు పంపడం జరిగిందని అర్జీదారుని ఇంటికి వెళ్లి సమస్య గురించి అడిగి తెలుసుకొని దానిని అర్జీ దారుని సంతృప్తి స్థాయిలో పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అర్జీదారులతో మాట్లాడి సమస్య వివరాలను తెలుసుకోవడం జరుగుతుంది అని దానిని ఆయా శాఖల జిల్లా అధికారులు జిల్లా యంత్రాంగం తగిన పూర్తి పరిష్కారం చూపుతారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈరోజు వచ్చిన అర్జీలు ఎక్కువ శాతం రెవెన్యూ సంబంధితమైన ఉన్నాయని, ఆర్థికేతర సమస్యలు ఆర్థిక సమస్యలు తో అర్జీలు వచ్చాయని అందులో ఆర్థికేతర సమస్యలున్న అర్జీలను పరిష్కారానికి ఆదేశించడం జరిగిందన్నారు. ఆర్థిక సంబంధిత విషయాలను ఆయా శాఖలు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రెవిన్యూ సంబంధిత అంశాలను కొంత నిర్దిష్ట కాలం లోపల పూర్తి



చేయడం జరుగుతుందన్నారు. పెద్ద పెద్దపెద్ద సమస్యలు ఉన్న అర్జీలు 66 దాకా వచ్చాయని వాటిని పూర్తి స్తాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈరోజు సాయంత్రం మారేళ్ల లో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి స్థానిక సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి మాట్లాడుతూ ఈరోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేది కార్యక్రమంలో ఎక్కువ శాతం రెవిన్యూ మరియు భూములు రీ సర్వే కి సంబంధించిన ఉన్నాయని అదేవిధంగా డి లిమిటేషన్ పై అప్లికేషన్ అందాయని ఆమె తెలిపారు. దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో జిల్లా కలెక్టర్ పి రాజబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి ప్రత్యేక శ్రద్ధ చూపించడంతోపాటు వేగవంతంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అదేవిధంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలు పరిష్కరిస్తున్నారని ఆమె తెలిపారు. శుక్రవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువ శాతం రెవెన్యూ సంబంధిత అంశాలతో పాటు ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న పలు అంశాలు అర్జీలు అందాయని వాటిని కూడా వీలైనంత త్వరలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో, రెవిన్యూ డివిజనల్ అధికారి విజయ జ్యోతి, జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ అనుపమ, బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం
## అన్నంరెడ్డి రమణారెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాదం ఏర్పాటు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూలై 31)

బద్వేల్ మున్సిపాలిటీ కార్మికులు నివాసముండే జాంబవంతనగర్‌లోని శ్రీ కోదండరామాలయం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అనంతరం 41వ రోజు మండల పూజ కార్యక్రమాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి వీరేశాచార్యుల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో పంచామృత అభిషేకం, శాంతి హోమాలు శ్రద్ధాభక్తులతో నిర్వహించారు.అనంతరం సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా జరిపించారు.

**ఘనంగా అన్నదాన కార్యక్రమం**

స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు ప్రముఖ సీనియర్ కాంట్రాక్టర్ సుధా కన్స్ట్రక్షన్స్ అధినేత అన్నంరెడ్డి వెంకటరమణా రెడ్డి – వారి సతీమణి బద్వేల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెంకట శశికళ దంపతుల కుటుంబ సభ్యుల సహకారంతో రుచికరమైన భోజన వసతి (అన్నదానం) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ మహత్యాన్ని భక్తులకు విస్తృతంగా తెలియజేశారు. విశేష సంఖ్యలో విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని, అక్షింతలు సమర్పించి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు.

ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వల్లంకొండు వెంకటరమణ, కేవీ సుబ్బారావు, సీవీ నాగేశ్వరరావు, పబ్బతి చంద్రశేఖర్, రామకోటిరాజు, పెద్ది సుధాకర్, ఎర్రంరెడ్డి సునీల్ కుమార్, కామేశ్వరరావు మరియు ఆలయ కమిటీ సభ్యులు కాలువ నాగేంద్ర, సునీల్, హరి, శివ, శ్రీనివాసులు భక్తులకు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందజేశారు.

**ఆకట్టుకున్న పురవీధి సేవకోలాటం :**



సాయంత్రం వేళ స్వామివారి గ్రామ సేవ (పురవీధి సేవ) ఘనంగా జరిగింది. స్వామివారి ఊరేగింపు ముందు నంది అవార్డు గ్రహీత 'శ్రీకృష్ణ కోలాటం' మాస్టర్ వెంకీ బృందం చేసిన కోలాట ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. అన్నపురెడ్డి అశోక్ కుమార్‌రెడ్డి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు, బద్వేల్ అర్బన్ ఇంచార్జి మద్దిశెట్టి ప్రసాద్, బండి పవన్ కుమార్, పుట్టి తిరుపాలయ్య, తులసి వెంకటసుబ్బయ్య, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.









# రోడ్లను ఆక్రమణల రహితంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలి
## సీఐ మల్లికార్జున





(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 31)

కంభం, కందులాపురం కేంద్రాల పరిధిలోని జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 544డీ) వెంట శుక్రవారం రోడ్డు ఆక్రమణల తొలగింపునకు సంయుక్త ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంభం తహసీల్దార్, ఎంపీడీఓ, పంచాయతీ అధికారులు, కంభం సీఐ మల్లికార్జున, కంభం ఎస్ఐ శివకృష్ణారెడ్డి పాల్గొన్నారు. రోడ్డు పక్కన ఉన్న అనధికార నిర్మాణాలు, ఆక్రమణలను తొలగించి రహదారి వెడల్పును అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం తొలగడంతో పాటు వాహనదారులకు మెరుగైన దృశ్యమానత (విజిబిలిటీ) ఏర్పడి, రోడ్డు ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని అధికారులు తెలిపారు. జాతీయ రహదారులపై ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి రహదారులను ఆక్రమణల రహితంగా ఉంచాలని సీఐ మల్లికార్జున సూచించారు.

# మెగా డీయస్సీ పేరుతో ప్రభుత్వం దగా లోకేష్ రాజీనామా చేయాలి

**సీబిఐ దర్యాప్తు జరిపించాలి**
**యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్**
**విచారణ జరపాలని జేసికి వినతి - పాల్గొన్న దద్దాల, అన్నా కృష్ణచైతన్య**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 31)**

మెగా డీయస్సీ పేరుతో నిరుద్యోగులను ప్రభుత్వం దగా చేసిందని యర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైయస్సార్‌సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం డీయస్సీలో జరిగిన అక్రమాల పై విచారణ జరపాలని కోరుతూ ఆయన జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులుకు కనిగిరి వైయస్సార్‌సీపి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణయాదవ్, మార్కాపురం వైయస్సార్‌సీపి ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు కృష్ణచైతన్యతో కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. విద్యాశాఖలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి పేపర్ లీక్ చేసి స్టేట్ ఫస్టు ర్యాంకు సాధించిన వ్యక్తి యొక్క వ్యవహారమే ఇందుకు ప్రత్యేక ఉదాహరణ అన్నారు. డీయస్సీ పేరుతో టీడిపి నాయకులు చేసిన ధనార్జన సూట్‌కేస్ కొట్టు...ఉద్యోగం పట్టు... అనే విధంగా లోకేష్ టీమ్ నిర్వహించిన దగా డీయస్సీ పై కలెక్టరు, జాయింట్ కలెక్టరుకు వివరించడం జరిగిందన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి చేతులో ఒక వ్యవస్థను పెట్టి 15 లక్షలకు ఉద్యోగాన్ని నిర్మొహమాటంగా... నిస్సిగ్గుగా... అమ్మేసుకున్నాడని ఆరోపించారు. క్రీడా సంఘాలను టీడిపి నేతల చేతుల్లో పెట్టి సాఫ్ట్‌బాల్ అసోషియేషన్ అద్యక్షులుగా ఆముదాల వలస టీడిపి ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను పెట్టి 39 ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. గతంలో ఉన్న జీవోలను కొట్టేసేసి క్రీడలకు సంబంధించిన అర్హతను 3 శాతానికి పెంచి కొత్తగా జీఓలను తెచ్చి వాటిద్వారా కోటా పెంచి 39 ఉద్యోగాలను కూన రవికుమార్ ద్వారా అమ్మేసుకున్నారని అన్నారు. మరో 38 ఉద్యోగాలను లోకేష్



తోడల్లుడు విశాఖ ఎంపీ భరత్ జూడో అసోషియేషన్ గౌరవ అద్యక్షులుగా నియమించి ఆ ఉద్యోగాలను అమ్మేసుకున్నారని ఆరోపించారు. ఇద్దరిపేరుమీద దాదాపు 70 ఉద్యోగాలను ధారాదత్తం చేశారన్నారు. అర్హత ఉన్న అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. ఆర్చరీలో జాతీయ స్థాయిలో గోల్డుమెడల్ సాధించిన వ్యక్తికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగంరాలేదన్నారు. పేకాట, క్లబ్బులు నడిపేవారికి, ప్లాస్టిక్ బాల్‌తో క్రికెట్ ఆడేవారికి అర్హత కల్పించి ఉద్యోగాలు కట్టబెట్టారనేది చాలా స్పష్టంగా ఆధారాలతో కనపడుతోందని అన్నారు. ఆర్చరీలో 1:1 ఉద్యోగానికి పిలిచి ఉద్యోగం ఇవ్వలేదన్నారు. జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన వారికి ఉద్యోగాలు రావాలికదా అని ప్రశ్నించారు. ప్రభుత్వంలో పనిచేసే ఉద్యోగి 15 లక్షలకు ఉద్యోగం ఇప్పిస్తాననే ఆడియో బయటకు వచ్చిందన్నారు. అతనిపై ఏం చర్య తీసుకున్నారో చెప్పాలన్నారు. దేశంలో జెన్‌జి ఉద్యమం ఉధృతంగా సాగుతుందని, కేంద్రమంత్రి కూడా రాజీనామా చేశారని అన్నారు. డీయస్సీ పేపరు లీకైందని చెప్పిన నవీన్ అనే నిరుద్యోగికి ఉద్యోగం ఇవ్వలేదన్నారు. స్టేట్ మొదటి ర్యాంకు వచ్చిన నవీన్‌కు ఉద్యోగం రాకపోవడంతో కోర్టుకు వెళ్లాడని, ఆయన క్రిష్ణాజిల్లా టాపర్‌గా నిలిచారన్నారు. పేపర్ లీక్ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ నారా లోకేష్ రాజీనామా చేయాలని, సిబిఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రాష్ట్రంలో జరుగుత్నున దోపిడిపై చర్యలు తీసుకోవాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నిరుద్యోగులకు అండగా ఉంటుందన్నారు. కేంద్ర మంత్రి రాజీనామా చేసినట్టుగానే లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడతల ప్రవీణ్‌కుమార్ రెడ్డి, పెద్దారవీడు కన్వీనరు కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్ 2026 ముసాయిదా ఓటరు జాబితా విడుదల

**16.51 లక్షల మంది ఓటర్లతో**
**వైఎస్సార్ కడప జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ముసాయిదా**
**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 31)**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమంలో భాగంగా 2026 జులై 1ను అర్హత తేదీగా పరిగణిస్తూ వైఎస్సార్ కడప జిల్లాకు సంబంధించిన ముసాయిదా ఫోటో ఓటరు జాబితాను శుక్రవారం విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం, అన్ని ఎన్నికల నమోదు అధికారుల కార్యాలయాలు, సహాయ ఎన్నికల నమోదు అధికారుల కార్యాలయాలు, అలాగే నియోజకవర్గాల పరిధిలోని గుర్తించిన పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటరు జాబితాను అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 16,51,312 మంది సాధారణ ఓటర్లు ముసాయిదా జాబితాలో నమోదయ్యారని తెలిపారు. వీరిలో పురుషులు 8,09,839 మంది, మహిళలు 8,41,337 మంది, తృతీయ జెండర్ కు చెందిన ఓటర్లు 136 మంది ఉన్నట్లు వెల్లడించారు. అదనంగా సర్వీస్ ఓటర్లు 2,217 మంది ఉన్నారని, వీరిలో పురుషులు 2,158 మంది, మహిళలు 59 మంది ఉన్నట్లు వివరించారు. నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే జమ్మలమడుగు నియోజకవర్గంలో అత్యధికంగా 2,22,619 మంది ఓటర్లు ఉండగా, కమలాపురం నియోజకవర్గంలో అత్యల్పంగా 1,84,559 మంది ఓటర్లు నమోదైనట్లు కలెక్టర్ తెలిపారు.

నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి.

బద్వేల్ 2,00,193, రాజంపేట 2,15,825, కడప 2,17,415, పులివెందుల 2,00,531, కమలాపురం 1,84,559, జమ్మలమడుగు 2,22,619, ప్రొద్దుటూరు 2,18,603, మైదుకూరు 1,91,567. ఓటర్లందరూ ముసాయిదా జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఏవైనా తప్పులు, అభ్యంతరాలు లేదా మార్పులు అవసరమైతే ఎన్నికల శాఖ నిర్దేశించిన గడువులోగా సంబంధిత ఎన్నికల నమోదు అధికారులకు దరఖాస్తులు సమర్పించి సరిచేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తుది ఓటరు జాబితా రూపొందించే ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఘనంగా వరికుంట్ల అనిల్ జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 31)**

పొదిలి నగర పంచాయతీ క్లస్టర్ ఇన్‌ఛార్జి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ జన్మదిన వేడుకలు పొదిలి నగర పంచాయతీలో ఘనంగా జరిగాయి. పార్టీ శ్రేణులు, అభిమానుల రాకతో ఆయన కార్యాలయం కోలాహలంగా మారింది. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి అనిల్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానుల హర్షధ్వానాల మధ్య అనిల్ భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనను శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించి, స్వీట్లు తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనిల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన సోదరుడు ఐకాన్ స్టార్ వరికుంట్ల నిరంజన్ ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ వేడుకల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, వరికుంట్ల అనిల్ అభిమానులు పాల్గొన్నారు.

# భార్యను హత్య చేసిన కేసులో భర్త అరెస్ట్

**చిన్నపాటి మనస్పర్థలకే దారుణాలకు ఒడిగడితే**
**జీవితాలు నాశనం - మైదుకూరు సీఐ కె రమణారెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జులై 31)**

అనుమానం, కోపంతో భార్యను ఘాతుకంగా హత్య చేసి పరారైన భర్తను మైదుకూరు పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. కేసు వివరాలను మైదుకూరు సిఐ కె రమణారెడ్డి మీడియాకు తెలియజేశారు. మైదుకూరు మండలం ముత్తురాయపల్లె గ్రామానికి చెందిన దాదన్నగారి యల్లయ్య (45) తన భార్య సాలమ్మ ప్రవర్తనపై అనుమానం పెంచుకుని తరచూ గొడవ పడేవాడు. ఈ క్రమంలో ఈ నెల 28న ఇంట్లో ఎవరూ లేని సమయంలో భార్యతో గొడవపడి, ఆవేశంతో ఇంట్లోని రోకలి బండతో ఆమె తలపై తీవ్రంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం అక్కడ నుంచి పరారయ్యాడు. మృతురాలి అన్న సరోల్ల నరసింహుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మైదుకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె రమణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు, కుటుంబ సభ్యులకు పలు కీలక సూచనలు చేశారు. మనస్పర్థలను చర్చలతో పరిష్కరించుకోండి: దంపతులు లేదా కుటుంబ సభ్యుల మధ్య ఏదైనా సమస్యలు, అనుమానాలు లేదా మనస్పర్థలు వస్తే పెద్దల సమక్షంలో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి. ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు కుటుంబాలను రోడ్డున పడేస్తాయి. సమస్య ఎంత పెద్దదైనా చట్టబద్ధంగా లేదా పోలీస్ స్టేషన్, లీగల్ కౌన్సెలింగ్ సెంటర్ల ద్వారా పరిష్కరించుకోవాలి కానీ, సొంతంగా శిక్షించే హక్కు ఎవరికీ లేదు. క్షణికావేశంలో చేసే హత్యలు, దాడుల వల్ల ప్రాణాలు పోవడమే కాకుండా, నేరస్థులు జీవితాంతం జైలు జీవితం గడపాల్సి వస్తుంది. దీనివల్ల వారి పిల్లలు, కుటుంబాలు అనాథలుగా మారుతాయి. కుటుంబాల్లో హింస, వేధింపులు లేదా తీవ్రమైన సమస్యలు ఉన్నప్పుడు డయల్ 112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదిస్తే కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించేందుకు పోలీసులు సిద్ధంగా ఉంటారు. అక్రమ మార్గాల్లో నేరాలకు పాల్పడే వారి పై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని సీఐ హెచ్చరించారు.





## పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జులై 31)**

సుధీర్ఘ కాలంగా విద్యాశాఖకు సేవలు అందించి నేడు సంపూర్ణ ఆరోగ్యంతో పదవి విరమణ పొందడం గొప్ప విషయం అని మండల ఎంపిడిఓ కె ధనలక్ష్మి అన్నారు. మండలంలోని మండల పరిషత్ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ కె ధనలక్ష్మి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి ఎం అజయ్ బాబు దంపతులకు పూలమాలలు అందించి, శాలువాక కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది తప్పక ఉంటుందని, విధుల పట్ల అంకిత భావంతో ఉండి వారి యొక్క పూర్తి సర్వీస్ కాలంలో ఎటువంటి రిమార్క్స్ లేకుండా, సంపూర్ణ ఆరోగ్యంతో పదవీ విరమణ పొందడం అనేది గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 31)**

విద్యా సేవలో విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన భ్రమరాంబ ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులు (స్కూల్ అసిస్టెంట్) వనిపెంట శేఖర్ బాబు , రంగరాజు పాఠశాల ఎస్జీటీ ఈకేజీ ప్రసాద్లను శుక్రవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారి అబ్దుల్ సత్తార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని పేర్కొన్నారు. వనిపెంట శేఖర్ బాబు, ఈకేజీ ప్రసాద్ తమ సుదీర్ఘ విద్యా సేవల ద్వారా ఎందరో విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు. వారి నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావం నేటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. అనంతరం శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి, వారి భవిష్యత్తు జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెన్నకేశవుల భాస్కర్ నాయుడు, రాజేష్, రమేష్, రాజాకృష్ణ, వై శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి రైతులకు శుభవార్త పంట బీమా గడువు ఆగస్టు 15 వరకు పొడిగింపు




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 31)**

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ఖరీఫ్ 2026 సీజన్‌కు సంబంధించి వివిధ పంటల బీమా ప్రీమియం నమోదు గడువును ఆగస్టు 15 వరకు పొడిగించినట్లు మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో జులై 31తో ముగియాల్సిన ఈ నమోదు గడువును రైతుల ప్రయోజనార్థం పొడిగించినట్లు ఆయన వివరించారు. మండలంలోని రైతులు సాగు చేసే వరి, కంది, మినుము, నువ్వులు, సజ్జ మరియు ఎండుమిరప పంటలకు బీమా సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, చీడపీడల వల్ల పంట నష్టం వాటిల్లితే రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు ఈ బీమా ఎంతో దోహదపడుతుందని ఎంఏఓ పేర్కొన్నారు. చివరి నిమిషం వరకు వేచి చూడకుండా పొదిలి మండలంలోని రైతు సోదరులందరూ వెంటనే తమ సమీపంలోని రైతు సేవా కేంద్రం, మీ సేవ లేదా సిఎస్‌సి కేంద్రా లను సందర్శించి బీమా నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని మండల రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# కడప జిల్లా ఆర్యవైశ్య వాసవి సేవాదళ్ జనరల్ సెక్రటరీగా రెడ్డి సురేష్ బాబు ఏకగ్రీవ నియామకం

**సామాజిక సేవా రంగాల్లో విశేష సేవలకు దక్కిన గౌరవం**
**రెడ్డి సురేష్ బాబు నియామకం పట్ల సర్వత్ర హర్షం**
**ఆగస్టు 9న బద్వేల్‌లో ప్రమాణ స్వీకార మహోత్సవం**



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 31)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వాసవి సేవాదళ్ సంస్థ కడప జిల్లా జనరల్ సెక్రటరీగా ప్రముఖ సామాజిక వేత్త, వ్యాపార ప్రముఖులు రెడ్డి సురేష్ బాబు ఏకగ్రీవంగా నియమితులయ్యారు.





ఆయనకున్న సుదీర్ఘ సేవా అనుభవం, సంఘటిత నాయకత్వ పటిమను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఈ కీలక బాధ్యతలను అప్పగించింది.

**సేవకే అంకితం**

**బహుముఖ ప్రజ్ఞాశాలి రెడ్డి సురేష్ బాబు**

రెడ్డి సురేష్ బాబు సమాజ సేవలోనూ వ్యాపార రంగానికి సంబంధించిన పలు అసోసియేషన్లలోనూ ఎన్నో ఏళ్లుగా కీలక పాత్ర పోషిస్తూ అందరి ఆదరాభిమానాలు పొందారు. కమలాపురం మండలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా, కడప జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా, ఆర్యవైశ్య యువజన సంఘం గౌరవ అధ్యక్షుడిగా, ఆర్యవైశ్య సంఘం క్రియాశీల సభ్యుడిగా, ఏఐఎం ఫర్ సేవా, అనాధ పిల్లల క్షేత్రాలయం డెవలప్‌మెంట్ కమిటీ మెంబర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ సమాజ శ్రేయస్సుకు, అనాథ పిల్లల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన అందించిన విశేష సేవా సేవలను గుర్తించి ఇప్పుడు జిల్లా ఆర్యవైశ్య వాసవి సేవాదళ్ జనరల్ సెక్రటరీగా నియమించడం పట్ల జిల్లాలోని ఆర్యవైశ్య బంధువులు, శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర నాయకత్వ ప్రతినిధులు రెడ్డి సురేష్ బాబుకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన సారథ్యంలో జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం కావాలని, వాసవి సేవాదళ్ సంస్థ బలోపేతానికి ఆయన ఎంతగానో దోహదపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 31)
ఉలవపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన బాలిక కిడ్నాప్ కేసులో నిందితుడు అయిన వీరేపల్లి గ్రామానికి చెందిన పాలకీర్తి వెంకట్రావు ను దర్శి డిఎస్పి బాలమురళికృష్ణ శుక్రవారం ఉదయం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వీరేపల్లి గ్రామానికి చెందిన బాలిక తప్పిపోయినట్లు ఆమె తల్లి ఫిర్యాదు మేరకు మొదట బాలిక మిస్సింగ్ కేసు నమోదు చేయగా, ఆ తర్వాత ఆ బాలికను అదే గ్రామానికి చెందిన వెంకట్రావు ప్రేమ పేరుతో మోసం చేసి బలవంతంగా తీసుకెళ్లినట్లు ఫిర్యాదు చేయడంతో కిడ్నాప్ కేసు నమోదు చేయడం జరిగింది. బాలిక ఆచూకీ తెలియడంతో బాలిక స్టేట్మెంట్ మేరకు బాలికను బలవంతంగా తీసుకెళ్లిన వెంకట్రావు పై అత్యాచారం, పోక్సో చట్టాల మేరకు శుక్రవారం రిమాండ్‌కి తరలించడం జరిగింది. బాలిక తల్లిదండ్రుల వద్దకు వెళ్లడానికి నిరాకరించడంతో ఒంగోలులోని బాల సదన్‌లో చేర్పించడం జరిగింది. దర్శి డిఎస్పీతో పాటు కందుకూరు సిఐ అన్వర్ భాషా, ఉలవపాడు ఎస్ఐ జి సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ భూమి, స్మశాన సమస్య, గుండ్ల "కమ్మ" కబ్జాల పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన దళిత నేత నీలం నాగేంద్రరావు

**అద్దంకి ఆర్డీవో, మత్స్యశాఖ, ఇరిగేషన్ ఈఈ లు సమస్యలు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశం**

(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జులై 31)



ఎస్సీ, ఎస్టీ భూమి సమస్యలు స్మశాన సమస్యలు, గుండ్ల కమ్మ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాలపై దళిత నేత నీలం నాగేంద్రరావు ముండ్లమూరులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాధితులతో కలిసి ఫిర్యాదు చేశారు. తాళ్లూరు మండలం విటలపురం గ్రామములో యానాదుల స్థలాన్ని దురాక్రమణ చేసిన రజికులు రాజకారుల లాగా వ్యవహరిస్తూ అంటరానితనం పాటిస్తూ యనదులపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదై దర్శి డిఎస్పీ విచారణ జరిపిన తాళ్లూరు తసీల్ధార్ ,సర్వేయిర్, రెండు నెలలు నుండి సంబంధిత స్థలాన్ని సందర్శించి సర్వే జరిపించి డిఎస్పీకి రిపోర్ట్ ఇవ్వలేదన్నారు. అలాగే అదే తాళ్లూరు మండలంలోని శివరామపురం గ్రామంలో మాదిగల పట్టా భూమి 26 సెంట్లు కబ్జా చేసి పాల కేంద్రం, కాట నిర్మించిన వైసీపీ రెడ్ల ముఠా పై ఎస్సీ, ఎస్టీ కేస్ నమోదై దర్శి డీఎస్పీ విచారణ జరిపారు. కానీ తాళ్లూరు తసీల్ధార్ నెల రోజులు అయిన మాదిగల భూ కబ్జా పై రిపోర్ట్ దర్శి డిఎస్పీకి పంపించలేదన్నారు. ముండ్లమురు మండలం వేంపాడులో దళితుల పట్టా భూమి ఆక్రమణకు గురైన మండల సర్వేయిర్ సక్రమంగా సర్వే జరపకుండా వేధిస్తున్నారని డిప్యూటీ సర్వేయర్ అద్దంకి చేత సర్వే చేపించి భూమి హద్దులు నిర్ణయించాలని జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు..అలాగే మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ సొంత గ్రామమైన తాళ్లూరు మండలం రజా నగరం గ్రామములో దళితులకు ఇప్పటికి స్మశాన భూమి లేదని వెంటనే స్మశాన భూమిని ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేశారు..అలాగే కురిచేడు మండలం అవులమంద ఎన్ఎస్‌పీ అగ్రహారం గ్రామం, ముండ్లమూరు మండలం చింతలపూడి గ్రామాలలో కూడా ఇప్పటివరకు దళితులకు స్మశాన భూములు లేవన్నారు.స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న దళితుల స్మశాన భూములు కూడా లేకుండా అగ్రకులాల ప్రభుత్వాలు కుల వివక్ష పటిస్తున్నన్నారు. జిఓ నెం. 1235 ప్రకారం దళితులకు స్మశాన భూములకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని లేకుంటే ప్రైవేట్ భూములైన కొనివ్వాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారికి వివరించారు. గుండ్ల 'కమ్మ' ప్రాజెక్టుకు భూములిచ్చి నష్ట పరిహారం తీసుకున్న భూస్వాములు ఇరిగేషన్ శాఖా ఆదీనములో ఉన్న సదరు భూములను మరల కృష్ణ జిల్లా రొయ్యల చెరువుల వ్యాపారులకు లీజుకుచ్చి లీజుకు గుండ్ల కమ్మ మంచినీటి పారుదలను కలుషితం చేస్తున్నారన్నారు. ఇందువలన లైసెన్సెడ్ చేపల వేటగాళ్ళయిన యానాదుల జీవనోపాధికి తూట్లు పొడుస్తున్నారన్నారు. దళిత నేత ఫిర్యాదు చేసిన భూమి సమస్య స్మశాన సమస్య సర్వే సమస్యలు గుండ్లకమ్మ భూ కబ్జాలపై చర్యలు తీసుకోవాలని అద్దంకి ఆర్డీవో జ్యోతి విజయ కుమారి, ఫిషరీస్ ఎడి, సంబంధిత తహశీల్ధార్లను ఆదేశించారు. కలెక్టర్ రాజా బాబు ని కలిసిన వారిలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి, మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పట్రా బంగారం, మేడికొండ మురళి, కోలా జీవరత్నం, దార్ల కొటేశ్వరరావు, నాగమణి, తదితరులు ఉన్నారు.

# తర్లుపాడు రైల్వే స్టేషన్‌లో ఎక్స్ప్రెస్ రైళ్లను ఆపండి సార్

**కరోనా సమయంలో ఆపిన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టును మళ్లీ ప్రయాణికులకు హాల్ట్ అవకాశం కల్పించండి సార్**
**విశాఖపట్నం జోన్ జిఎం సందీప్ మాథురుకు వినతి పత్రాలను అందజేసిన ప్రజలు, జర్నలిస్టులు**

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 31)



తర్లుపాడు రైల్వే స్టేషన్‌లో రైల్వే వ్యవస్థ ఏర్పడిన నాటి నుండి రైళ్ళ రాకపోకలు ప్రయాణికులకు అంతరాయం లేకుండా కొనసాగేది. అనంతరం అమరావతి లాంటి కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రయాణికుల సౌకర్యార్థం కొరకు రెండు నిమిషాల పాటు ఆగి వెళ్ళేవి. దీంతో మండల పరిసర ప్రాంతాలలో ఉన్న సుమారు 40 గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం సుఖప్రదంగా ఉండేది. కానీ 2019-2020 నుండి కరోనా మహమ్మారి దెబ్బకు దేశవ్యాప్తంగా రాకపోకలకు అంతరాయం జరిగింది. అదే అదునుగా రైల్వే అధికారులు ఈ స్టేషన్లో హాల్ట్ సౌకర్యం కల్పించకపోవడంతో చుట్టుప్రక్క గ్రామాల ప్రజలు మానసికంగా, ఆర్థికంగా సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులే కాక ఆరోగ్య రీత్యా వైద్యశాలలకు వెళ్లాలన్న రోగులు అనేక ఇక్కట్లకు గురికాక తప్పడం లేదు. ఇలాంటి పరిస్థితులు గమనించిన గ్రామాల ప్రజలు అనేక సార్లు కేంద్ర, రాష్ట్ర స్థాయి, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు మొరపెట్టుకున్నా వాళ్లు పట్టించుకున్న దాఖలాలు లేవు. అంతే కాక అనేక మంది జోనల్ జిఎంలకు, సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన ఏ ఒక్కరూ ప్రయాణికుల సమస్యలను పట్టించుకున్న దాఖలాలే లేవన్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను పసిగట్టిన మండల జర్నలిస్టులు, ప్రజలు విశాఖపట్నం జోన్ జిఎం సందీప్ మాథుర్ రాకను తెలుసుకున్నారు. దీంతో తర్లుపాడు రైల్వేస్టేషన్‌లో గతంలో ఆగిన పలు రైళ్లకు తిరిగి హాల్ట్ కల్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని వారు జిఎంకు శుక్రవారం సమర్పించారు. వారు అందజేసిన వినతిపత్రంలో 17261/17262 తిరుపతిఎక్స్‌ప్రెస్, 17225/17226 అమరావతి ఎక్స్‌ప్రెస్, 17253 ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ ఎక్స్‌ప్రెస్, 17228 డోన్ రైలు కరోనా కాలానికి ముందు తర్లుపాడు రైల్వేస్టేషన్‌లో ఆగేవని, ప్రస్తుతం ఆ రైళ్లు నిలుపుదల చేయకుండా వెళ్లిపోతుండటంతో తర్లుపాడు మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మండలంలోని విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, అత్యవసర ప్రయాణికులు ఇతర స్టేషన్లకు వెళ్లి రైళ్లు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొన్నందున, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గతంలో మాదిరిగా ఈ రైళ్లకు తర్లుపాడు రైల్వేస్టేషన్‌లో హాల్టును పునరుద్ధరించాలని జీఎంకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా రైల్వే జీఎం సందీప్ మాథూర్‌కు పలు సమస్యల పై వివరించి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండల జర్నలిస్టులు, ప్రజలు, రైతు సంఘం నాయకులు పాపిరెడ్డి, విలేకర్లు, అలాగే తర్లుపాడు గ్రామానికి చెందిన యువత అఫ్రోజ్, తిరుపతి, బాషా, కరీముల్లా, వీరారెడ్డి, వెంకటరెడ్డి, జాన్ బనియన్, రమేష్ కృష్ణ, ఆసిఫ్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తున్న టిడిపి నాయకులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)
ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు శుక్రవారం 30వ డివిజన్‌లో 'ఇంటింటికి టీడీపీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ అధ్యక్షుడు నత్తల కనకారావు, ప్రధాన కార్యదర్శి కొల్లా బత్తిన రమేష్, కాకుమాను రాజేష్, బూత్ కన్వీనర్ కొమ్ము సురేష్, 191వ బూత్ అబ్జర్వర్ పాలపర్తి లక్ష్మీనారాయణ, పల్లపోతు వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# మార్కాపురం రోడ్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి రైల్వే జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు పి వి కృష్ణారావు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 31)




మార్కాపురం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పివి కృష్ణారావు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు (విశాఖ జోన్) వినతిపత్రం అందజేసి, మార్కాపురం రోడ్ రైల్వే స్టేషన్ అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదల, రైలు సేవల విస్తరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మార్కాపురం రోడ్ స్టేషన్ శ్రీశైలం పుణ్యక్షేత్రానికి సమీప ప్రధాన రైల్వే స్టేషన్ కావడంతో ప్రతి రోజూ వేలాది మంది భక్తులు, ప్రయాణికులు ఈ స్టేషన్‌ను వినియోగిస్తున్నారని తెలిపారు. రాత్రి వేళల్లో మాత్రమే దూర ప్రయాణ రైళ్లు అందుబాటులో ఉండడం, దోర్నాల-శ్రీశైలం ఘాట్ రోడ్డులో రాత్రి ప్రయాణానికి ఉన్న పరిమితుల కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రిటైరింగ్ రూములు, డార్మిటరీలు ఏర్పాటు చేయాలి. స్టేషన్ పశ్చిమ వైపున రెండవ ప్రవేశ-నిష్క్రమణ ద్వారం నిర్మించాలి. సావల్యాపురం-న్యూ పిడుగురాళ్ల మార్గంలో సాధారణ ప్రయాణికుల రైళ్లు ప్రారంభించాలి. తిరుపతి-హైదరాబాద్ నైట్ ఎక్స్‌ప్రెస్‌ను కొత్త మార్గంలో ప్రారంభించాలి. కాచిగూడ-నడికుడి ప్యాసింజర్ రైలును మార్కాపురం రోడ్ వరకు పొడిగించాలి. కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను ప్రతి రోజూ నడిపి బెంగళూరు-మైసూరు-చామరాజనగర్ వరకు పొడిగించాలి. గుంటూరు-ఔరంగాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను నాగర్‌సోల్ (షిర్డీ) వరకు పొడిగించాలి. గుంటూరు-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను తిరుచిరాపల్లి వరకు పొడిగించాలి. మార్కాపురం రోడ్ స్టేషన్‌లో ప్రధాన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు రిజర్వేషన్ (బుకింగ్) సౌకర్యం కల్పించాలి. ప్రాంతీయ అభివృద్ధి, శ్రీశైలం యాత్రికుల సౌకర్యం, ప్రజల ప్రయాణ అవసరాలు, రైల్వే ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనలను త్వరితగతిన అమలు చేయాలని పి వి కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు గుమ్మా రాఘవేంద్ర, యెక్కలి కమల్ గుప్తా, కొప్పు నాగరాజు, దేశబోయిన శ్రీను, రంగయ్య, మణి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంటీఎస్ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి

**యుటిఎఫ్ ప్రకాశం జిల్లాశాఖ డిమాండ్**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)



మినిమం టైం స్కేల్ ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిలారి వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ హై సంయుక్త ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ప్రకాశం జిల్లాలో 200 మంది మినిమం టైపు స్కేల్ ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల్లో మారుమూల గ్రామాలలో దాదాపు 200 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. జూన్ నెల నుండి ప్రభుత్వ పాఠశాలలో బదిలీ అయిన మినిమం టైమ్ స్కేల్ ఉపాధ్యాయులకు ఇంతవరకు జీతాలు ఇవ్వకపోవడం గర్హనీయమన్నారు. చాలి, చాలని జీతాలతో కుటుంబాలను పోషించుకుంటూ నిజాయితీగా ఉద్యోగం చేస్తున్న మినిమం టైం స్కేల్ ఉపాధ్యాయులకు రకరకాల కారణాలతో టెక్నికల్ సమస్యలు పొజిషన్ ఐడి నెంబర్లను మ్యాపింగ్ తదితర కారణాలతో ఇప్పటివరకు బిల్లు పెట్టుకొనుటకు పొజిషన్ ఐడీలు, క్యాడర్ స్ట్రెంత్ డిస్ప్లే రాకపోవడం చాలా దారుణమన్నారు. ఈ కారణంతో జీతాలు పెట్టుకోలేకపోవడం ఉపాధ్యాయులను చాలా బాధిస్తుందని తెలిపారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ఎంటిఎస్ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించే లాగా చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ డిమాండ్ చేస్తుందన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు నిబంధనలను కఠినతరం చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లా ఎస్పీతో కలిసి జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో సమీక్ష

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 31)

జిల్లాలో రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రమాదాలకు దారితీసే కారణాలను గుర్తించి వెంటనే శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరితో పాటు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హాజరయ్యారు. జిల్లా రహదారి భద్రత కమిటీ (డీఆర్ఎస్‌సీ) సమావేశంలో అజెండాలోని రవాణా, పోలీసు, జాతీయ రహదారుల సంస్థ, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్, వైద్య తదితర శాఖల అధికారులతో కలిసి రహదారి భద్రత, ప్రమాదాల నివారణ చర్యలు, జీరో ఫ్యాటాలిటీ జిల్లా కార్యక్రమం, జాతీయ రహదారులపై ఆక్రమణల తొలగింపు, పాఠశాలల పరిసరాల్లో భద్రతా చర్యలపై ఆయా శాఖల అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో 2025-26 సంవత్సర (జూలై 26 వరకు) కాలంలో రోడ్డు ప్రమాదాల గణాంకాలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 2026లో ఇప్పటివరకు మొత్తం 480 ప్రమాదాలు సంభవించగా, 241 మంది ప్రాణాలు కోల్పోయారని సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్య అత్యధిక ప్రమాదాలు నమోదవుతున్న నేపథ్యంలో ఆ సమయంలో ప్రత్యేక నిఘా, ట్రాఫిక్ అమలు చర్యలు మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, హిట్ అండ్ రన్ ఘటనలు, పాదచారుల ప్రమాదాలు వంటి కారణాలతో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని సమీక్షలో వెల్లడైంది. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనల అమలులో ఎలాంటి రాజీ ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. జీరో ఫాటాలిటీ జిల్లా కార్యక్రమం పురోగతిపై సమీక్షిస్తూ, పోలీసు, రవాణా, రోడ్లు-భవనాలు, ఎన్‌హెచ్‌ఏఐ తదితర శాఖలు సమన్వయంతో ప్రమాద ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తక్కువ వ్యయంతో అధిక ఫలితాలు ఇచ్చే చర్యలను వెంటనే అమలు చేయడంతో పాటు దీర్ఘకాలిక మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలని సూచించారు. జాతీయ రహదారులపై ఆక్రమణల తొలగింపు, ప్రమాదకర ప్రాంతాల్లో భద్రతా చర్యల అమలుపై కూడా కలెక్టర్ సమీక్షించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా జాతీయ రహదారులపై ఆక్రమణలను పూర్తిగా తొలగించి, రహదారి భద్రతా ఆడిట్లను వేగవంతం చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన 92 ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన హెచ్చరిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, సోలార్ బ్లింకర్లు, ఇతర భద్రతా మౌలిక వసతుల ఏర్పాటును నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల పురోగతిపై శాఖల వారీగా ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ వంటి తీవ్రమైన ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమైన చోట డ్రైవింగ్ లైసెన్సుల సస్పెన్షన్‌తో పాటు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జూలై నెలలో నిబంధనలు అతిక్రమించిన 26 మంది డ్రైవింగ్ లైసెన్సులను ఆరు నెలల పాటు సస్పెండ్ చేసినట్లు సమావేశంలో వెల్లడించారు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. విద్యాశాఖ, పోలీసు, రవాణా, ఇంజినీరింగ్ శాఖలు సంయుక్తంగా ప్రతి పాఠశాల పరిసరాల్లో అవసరమైన ట్రాఫిక్ నియంత్రణ, హెచ్చరిక బోర్డులు, భద్రతా మౌలిక వసతులు కల్పించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ, సాయంత్రం వేళల్లో ప్రత్యేక నిఘా, ట్రాఫిక్ నిబంధనల కఠిన అమలు, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ప్రమాద ప్రాంతాల్లో పోలీసు, రవాణా, రోడ్లు-భవనాల శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, హెచ్చరిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, సోలార్ బ్లింకర్లు, ఇతర భద్రతా మౌలిక వసతులను అత్యవసరంగా ఏర్పాటు చేయాలని, ప్రజల్లో రహదారి భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ వీర్రాజు, కేఎంసి కమిషనర్ భవానీ ప్రసాద్, డిఎంహెచ్‌ఓ డాక్టర్ యుగంధర్, డిసిహెచ్ఎస్ డాక్టర్ హిమదేవి, డిపిఓ రామచంద్ర, ఆర్‌అండ్‌బి శాఖ ఎస్‌ఈ చంద్రశేఖర్, ఆర్టీసీ ఆర్ఎం రమేష్, కమిటీ సభ్యులైన విద్యుత్ శాఖల ఎస్‌ఈలు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు, రోడ్ సేఫ్టీ డిఎస్పీ, ఐరాడ్ జిల్లా కోఆర్డినేటర్, రోడ్డు భద్రత ఎన్‌జిఓల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.





## భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ ఏర్పాట్ల పై సమీక్ష

### 14 నియోజకవర్గాల్లో ఫుడ్ పాయింట్లు, పార్కింగ్ ప్రాంతాల పరిశీలన
### ఆహార పంపిణీ సజావుగా జరిగేలా చర్యలు
### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు





(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జులై 31)

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ హాజరుకానున్న నేపథ్యంలో సభకు తరలివచ్చే లక్షలాది మంది ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లలో భాగంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మంత్రి అచ్చెన్న నాయుడులతో కలిసి విశాఖపట్నం, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఫుడ్ పాయింట్లను ఆయన పరిశీలించారు. లక్షలాది మంది ప్రజలు సభకు హాజరుకానున్న నేపథ్యంలో వారికి అవసరమైన భోజన సదుపాయాలు, తాగునీరు తదితర ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదేవిధంగా బస్సుల పార్కింగ్ ప్రాంతాలను సందర్శించి వాహనాల రాకపోకలు, పార్కింగ్ నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. ఫుడ్ పాయింట్ల వద్ద ఆహార పంపిణీ వేగంగా, సజావుగా జరిగేలా అవసరమైన అన్ని సదుపాయాలను ముందుగానే ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించినట్లు ఏలూరి తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చన్నాయుడు, బిసి జనార్ధన్‌రెడ్డి, కందుల దుర్గేష్, హోం మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఏపి మిరిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఫుడ్ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఏళ్ల తరబడి ప్రమాదాలకు కారణమైన రోడ్డు ఆక్రమణలకు చెక్

### కలెక్టర్ విజయ సునీత చొరవతో కదిలిన యంత్రాంగం
### కంభం పోలీసుల సహాయంతో సంయుక్తంగా రోడ్డు ఆక్రమణల తొలగింపు

(షణ్ముఖ వెలుగు, కంభం జూలై 31)





కంభం పట్టణంలో ఏళ్ల తరబడి రోడ్లను ఆక్రమిస్తూ ఏర్పాటు చేసిన దుకాణాలు, షెడ్లు, ఇతర అనధికార నిర్మాణాల కారణంగా కంభం పట్టణంలోని ప్రధాన రహదారులపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటుండగా, ప్రజల నుంచి ఎన్నో ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విజయ సునీత ఆదేశాల మేరకు శుక్రవారం భారీ స్థాయిలో రోడ్డు ఆక్రమణల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఆర్ అండ్ బి, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారులు, కంభం పోలీసుల సమన్వయంతో కంభం పట్టణంలోని ఎన్‌హెచ్ 544డీ వెంట ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంభం సీఐ మల్లికార్జున, ఎస్‌ఐ శివకృష్ణారెడ్డి, తహసీల్దార్ కిరణ్ తదితర అధికారులు పాల్గొని రోడ్డు పక్కన ఉన్న అనధికార ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణలు తొలగించడంతో రహదారి వెడల్పు పెరిగి, ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించే పరిస్థితి ఏర్పడింది. దీంతో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.





# ఘనంగా జమ్మలదిన్నె శేషయ్య పదవి విరమణ

(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జులై 31)





బేస్తవారిపేట జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల నందు స్కూల్ అసిస్టెంట్ (సోషల్)గా విధులు నిర్వహిస్తున్న జమ్ములదిన్నె శేషయ్య స్వచ్ఛంద పదవి విరమణ కార్యక్రమం బేస్తవారిపేట ఒకటవ మండల విద్యాశాఖ అధికారి మధుసూదనరెడ్డి అధ్యక్షతన శుక్రవారం రోజు పాఠశాల ఆవరణలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన సభ నందు మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ జమ్ములదిన్నె శేషయ్య ఎంతో మంది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపి విలువలతో కూడిన విద్యను బోధిస్తూ అనేక తరాల భవిష్యత్తును తీర్చిదిద్దిన ఆదర్శవంతులని, ఎంతో నీతి నిజాయితీగా విధులు నిర్వహించి తల్లిదండ్రులు విద్యార్థుల మన్ననలు పొందారని తెలిపారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఉమ్మడి ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక సహాధ్యక్షులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ శేషయ్య ఏ పాఠశాలలో పనిచేసిన తనదైన శైలిలో ఆ పాఠశాల అభివృద్ధికి కృషిచేసి మండల, జిల్లా అధికారులచే అభినందనలు అందుకొని ప్రకాశం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పాటు మరెన్నో అవార్డులు పొందడం, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పాఠశాలలో మాక్ అసెంబ్లీ, మాక్ పార్లమెంటు కార్యక్రమాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారని గుర్తు చేశారు. అంతే కాకుండా పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్‌తో బోధించడం, ఐఎఫ్‌పి ప్యానల్‌ని ఉపయోగించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధించడం శేషయ్య ప్రత్యేకత అని కొనియాడారు. తదుపరి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, బంధుమిత్రులు శేషయ్య సేవలను అభినందించారు. అనంతరం శేషయ్యను మండల విద్యాశాఖ అధికారి మధుసూదన రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు శేషయ్య ధనలక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద పదవీ విరమణ సన్మాన గ్రహీత జమ్ములదిన్నె శేషయ్య మాట్లాడుతూ నేను గత 37 సంవత్సరాలుగా తాను విద్యారంగానికి సేవలందించి విద్యార్థులను తన పిల్లలుగా భావించి ఎంతో మందిని ప్రయోజకులుగా తీర్చిదిద్దినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. తనపై ప్రేమాభిమానంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాను చేసిన మంచి కార్యక్రమాల వల్ల తన సంతానం మంచి ఉద్యోగాలలో స్థిరపడ్డారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుమారుడు గణేష్ సాయి, కోడలు సృజన, అల్లుడు నాగేశ్వరరావు, కుమార్తె నీరజ, రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు తిరుపతిరెడ్డి, యుటిఎఫ్ నాయకులు తిరుపతయ్య, చిట్టెంశెట్టి సుబ్బారావు, బట్టు పిచ్చయ్య, వరికుంట్ల వెంకటేశ్వర్లు, ఆవుల సుబ్బారెడ్డి, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



